# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, 19 జనవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## స్వామిత్వ పథకం..65లక్షల ఆస్తి కార్డుల అందజేత

### వర్చువల్‌గా పంపిణీ చేసిన ప్రధాని మోదీ.. 2.25 కోట్లకు చేరిన ఆస్తి కార్డుల పంపిణీ



న్యూఢిల్లీ, జనవరి 18: సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్‌డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్(స్వామిత్వ) పథకం కింద ప్రధాని నరేంద్రమోదీ దేశ వ్యాప్తంగా 65లక్షల మందికిపైగా ప్రజలకు ఆస్తి కార్డులను పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో పాల్గొనగా.. దేశంలోని 10 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 230 జిల్లాల లబ్ధిదారులు ఆస్తి కార్డులను అందుకున్నారు.

# 3,500కోట్ల భారీ పెట్టుబడులతో..

# గ్లోబల్ డేటా సెంటర్

### ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు

### ఎస్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ

### డేటా సెంటర్లకు రాజధానిగా హైదరాబాద్

### రెండోరోజు సింగపూర్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు బిజీబిజీ




**హైదరాబాద్, జనవరి 18:** డేటా సెంటర్లకు గమ్య స్థానంగా హైదరాబాద్ పరుగులు పెడుతోంది. ఈ ప్ర యాణంలో శనివారం మరో కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లో రూ.3,500 కోట్ల పెట్టు బడులు పెట్టేందుకు సింగపూర్‌కు చెందిన ఎస్‌టీటీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ముందుకొచ్చింది. 100 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్‌లో ఏర్పా టు చేసే ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రెడీ డేటా సెంటర్‌ను ఎస్‌టీటీ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పనుంది. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్‌బాబుతో కూడిన తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రెండో రోజు సింగపూర్ పర్యటన బిజీబిజీగా సాగింది. ఈ సందర్భంగా ముచ్చర్ల సమీపంలోని మీరా?న్‌పేటలో ఈ డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు ఎస్‌టీటీ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్‌టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఎంఓయూపై సంతకాలు చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లోని ఎస్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఆఫీస్‌ను సందర్శించారు. ఆ తర్వాత కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం ఈ ఒప్పందం జరిగింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డేటాసెంటర్ సామర్థ్యాన్ని పెంచుకునే ప్రణాళిక లో భాగంగా - మిగతా 2వ పేజీలో

### డేటా సెంటర్లకు హైదరాబాద్ రాజధాని

> రాష్ట్రంలో రూ.3,500కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయం తీసుకున్న ఎస్‌టీటీ గ్లోబల్ కంపెనీ ప్రతినిధులకు నా అభినందనలు. త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుంది. ఎస్‌టీటీ గ్రూపు రావడం అనేది తెలంగాణలో ఉన్న ప్రపంచస్థాయి అనుకూలతలను చాటిచెబుతోంది.
>
> - ఎస్‌టీటీ గ్రూపుతో ఒప్పందం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి

## సెమీకండక్టర్ హబ్‌గా తెలంగాణ

### పెట్టుబడులు పెట్టండి

### సింగపూర్ సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 18:** ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో.. ఈ ఇండస్ట్రీకి తెలంగాణ హబ్ గా నిలవనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధ ర్‌బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం లో సెమీ కండక్టర్ పరిశ్రమలో పెట్టుబ డులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శనివారం సింగపూర్ పర్య టనలో మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందం సింగపూర్

# అబద్ధాల పార్టీ బీఆర్ఎస్



### మా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం

### అప్పులతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు

### లక్ష కోట్ల పెట్టుబడుల కోసమే సీఎం దావోస్ టూర్

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

### 112 మందికి ఉద్యోగ నియామకపత్రాల అందజేత

### విద్యుత్ శాఖ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏకు ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 18:** రూ.1లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికే సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సింగపూర్, దావోస్ పర్యటనకు వెళ్లారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గత పర్యటనలో రూ.46వేల కోట్ల పెట్టుబ డులు తెచ్చారని, ఈ పర్యటనలో రూ.లక్ష కోట్లకు తగ్గకుండా పెట్టుబడులు తీసుకురా వాలనే ప్రణాళికతో వెళ్లినట్లు చెప్పారు. శనివారం సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థలో 112 మందికి (92 మంది జూనియర్ అసిస్టెంట్, కం ప్యూటర్ ఆపరేటర్లు, 20మంది కారుణ్య నియామకాలు) నియామక పత్రాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి అందజేశారు. ఈ వేదిక పై నుంచే విద్యుత్ శాఖ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ అబద్ధాల మీద పుట్టిన పార్టీ అని ఆరోపించారు. గత పదేళ్లు అధికారంలో ఉండి.. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రజల్లో భ్రమలు కల్పించి కాలం వెళ్లదీశారని, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా మళ్లీ అవే అబద్ధాలతో తమ ప్రభు త్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం అప్పులతో అధోగతిపాలు చేస్తే.. ఒకటో తేదీన జీతాలు ఇచ్చే స్థితికి - మిగతా 2వ పేజీలో



## త్వరలోనే రాష్ట్ర బీజేపీ సారథి

### ఆర్ఎస్ఎస్ వ్యక్తే కానక్కరలేదు

### చిరంజీవి నా స్నేహితుడు..

### రాజ్యాంగంలో ఎన్ని పేజీలున్నాయో రాహుల్‌గాంధీకి తెలియదు

### మీడియాతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 18:** బీజేపీకి కాబోయే రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తే అయి ఉండాలన్న నియమమేది లేదని కేంద్ర బొగ్గు, గను ల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు సైతం బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు అయ్యేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఆర్ఎస్ఎస్‌లో ఉన్నా లేకపోయి నా అధిష్ఠానం నిర్ణయించిన వారికే బీజేపీ అధ్యక్ష పదవి దక్కుతుందన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో ఆయన పలు అంశాలపై మీడియా చిట్‌చా ట్‌లో మాట్లాడారు.. వారం రోజుల్లో పార్టీ జిల్లాల అధ్యక్ష ఎన్నికలు ముగుస్తాయని - మిగతా 2వ పేజీలో

# బ్యాంకులోనే రైతు బలవన్మరణం

## ఐదు ఎకరాలు తాకట్టు పెట్టి రూ.మూడున్నర లక్షల రుణం

### దిగుబడి లేక ఓ వాయిదా జాప్యం

### చెల్లించాలంటూ వేధింపులు

### మేనేజర్‌తో మాట్లాడి వచ్చాక


### పురుగు మందు తాగిన రైతు

### కాసేపటికి కుప్పకూలి మృతి

### బ్యాంకు ఎదుట బాధిత రైతు కుటుంబం, ప్రజల ఆందోళన

### రుణమాఫీకి బ్యాంకు అంగీకారం మృతుడి కుమారుడికి ఉద్యోగం

### ఆదిలాబాద్ ఐసీఐసీఐ బ్యాంకులో ఘటన



**ఆదిలాబాద్, జనవరి 18:** రుణం తీర్చే అంశంలో బ్యాంకు సిబ్బంది వేధింపులు తాళలేక తీవ్ర మనోవేదనకు గురైన ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. తనకు అప్పు ఇచ్చిన బ్యాంకులోనే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదిలాబాద్‌లో శనివారం జరిగిన ఈ ఘటనలో జాదవ్ దేవ్‌రావ్(50) అనే రైతు బలవన్మరణం పొందాడు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆదిలాబాద్ జిల్లా బేల మండలం రేణిగూడకు చెందిన జాదవ్ దేవ్‌రావ్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే దేవ్‌రావ్.. ఆదిలాబాద్ టీచర్స్ కాలనీలోని ఐసీఐసీఐ బ్యాంకులో తన ఐదు ఎకరాల భూమిని తాకట్టు పెట్టి నాలుగేళ్ల క్రితం రూ.3.50లక్షల రుణం తీసుకున్నాడు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా - మిగతా 2వ పేజీలో

# ఎందుకు తప్పుకున్నారు?

## ఫార్ములా ఈ-కారు రేసు కేసు..

## ఏస్ నెక్ట్స్ జెన్‌ను ప్రశ్నించిన ఏసీబీ



**హైదరాబాద్, జనవరి 18:** ఫార్ములా ఈకారు రేసు నుంచి ఎందుకు తప్పుకున్నారు.. రేసింగ్‌కు సంబంధించి 9వ సీజన్ తర్వాత వైదొలగడానికి కారణం ఏంటి? తదితర ప్రశ్నలతో ఏసీబీ అధికారులు ఏస్ నెక్ట్స్ జెన్ సంస్థ డైరెక్టర్, ఫస్ట్ ప్రమోటర్ అయిన చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను ప్రశ్నించారు. ఫార్ములా ఈకారు రేసు కేసులో మొదట్లో కీలకంగా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ సంస్థ ప్రతినిధులను ఏసీబీ శనివారం హైదరాబాద్‌లో విచారించింది. సంస్థ డైరెక్టర్ అనిల్‌ను దర్యాప్తు అధికారులు సుమారు రెండున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో ఏస్ నెక్ట్స్ జెన్ సంస్థనే రేసు నిర్వహించాల్సి ఉండగా రేస్‌కు సంబంధించి అనుమతులు పొందేందుకు సమర్పించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి వివరాలను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. 9వ సీజన్ రేసు నిర్వహణ అనంతరం ఈ సంస్థ 10వ సీజన్ నిర్వహించాల్సి ఉండగా ఒప్పందం నుంచి తప్పుకునేందుకు, ఒప్పందం నుంచి అర్థాంతరంగా వైదొలగేందుకు ఉన్న కారణాలపై ఏసీబీ లోతుగా ఆరా తీసింది. 9వ సీజన్ కోసం ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం పూర్తి వివరాలను అడిగింది.

### మధ్యలోనే వెళ్లిపోయిన ఏస్ నెక్స్ జెన్...

2022 అక్టోబర్ 25న జరిగిన మొదటి ఒప్పందం ప్రకారం సీజన్ 9, 10, 11, 12 రేస్‌ల నిర్వహణ ఖర్చులను ఏస్ నెక్ట్స్ జెన్ భరించాలి. హైదరాబాద్‌లో 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో సీజన్-9 ఫార్ములా ఈకారు రేస్ జరిగింది. 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన సీజన్-10 రేస్ కోసం - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 19 జనవరి, 2025

# ఎందుకు తప్పుకున్నారు?


(మొదటి పేజీ తరువాయి)

ఫార్ములా -ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థకు 2023 మే లోనే 50 శాతం సొమ్ము రూ.90 కోట్లు చెల్లించాల్సి ఉండగా అందుకు ఏస్ నెక్ట్స్ జెన్ సంస్థ చెల్లించలేదు. సీజన్ -9 ఫార్ములా ఈ-కారు -రేసు నిర్వాహణ వల్ల భారీగా నష్టం వచ్చిందని ఏస్ నెక్ట్స్ జెన్ కంపెనీ చేతులెత్తేసింది. ఫలితంగా ఈ వ్యవహారంలో ప్రమోటర్‌గా హెచ్ఎండీఏనే పూర్తి పాత్ర పోషించాలని అప్పటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఈ తరుణంలో 2023 అక్టోబర్ 5, 11 తేదీల్లో రూ.45.71 కోట్లను ఎఫ్ఈవోకు హెచ్ఎండీఏ నేరుగా బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు, ఈ మొత్తం వివాదానికి తెరలేపింది. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ఏ1గా కేటీఆర్, ఏ2 అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డిలను విచారించిన ఏసీబీ.. ఇప్పుడు బాధ్యతల నుంచి అకస్మాత్తుగా తప్పుకొన్న ఏస్ నెక్ట్స్ జెన్ సంస్థ మీద బీఆర్ఎస్ సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై దృష్టి పెట్టింది. ఈ తరుణంలోనే విచారణ కోసం ఏసీబీ ఈ నెల 16న ఈ సంస్థకు నోటీసులు జారీచేసింది. ఇప్పటికే రెండు సార్లు ఏసీబీ నోటీసులు ఇచ్చినా, గైర్హాజరైన ఏస్ నెక్ట్స్ జెన్ ప్రతినిధులు శనివారం మధ్యాహ్నం వరకు ఏసీబీ కార్యాలయానికి రాలేదు. అయితే, ఫ్లైట్ ఆలస్యమైందని చెబుతూ ఏస్ నెక్ట్స్ జెన్ సంస్థ డైరెక్టర్ అనిల్ మధ్యాహ్నం 3 గంటలకు ఏసీబీ కార్యాలయానికి వచ్చారు.

# ఢిల్లీలో రేవంత్‌ది అబద్ధాల ప్రచారం

## ముందు చిరుద్యోగులకు జీతాలివ్వండి: హరీశ్ రావు

## రేషన్ కార్డుల జారీలో నిబంధనలు సవరించాలని సీఎంకు లేఖ



**హైదరాబాద్, జనవరి 18:** సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి అక్కడి ప్రజలను అబద్ధాలతో నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెబుతున్నారని, ముందుగా చిరుద్యోగులకు జీతాలు చెల్లించాలని శనివారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చశారు. కాంగ్రెస్ పాలనలో చిరుద్యోగుల పరిస్థితి దారుణంగా మారిందని, జీతాల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొందన్నారు. 4 నెలలుగా పంచా యతీ కార్మికులు, 3 నెలలుగా ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. అలాగే మునిసిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నెల రోజుల జీతం బకాయి పడ్డారని, ఇంట్లో అన్ని సమస్యలు పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పెట్టుబడుల కోసమంటూ పర్యటనలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీ వెళ్లి చక్కర్లు కొట్టడం మాని చిరుద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో లక్షలాది మంది లబ్ధిదారులు నష్టపోతున్నారని, నిబంధనలు సవరించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగలేఖ రాశారు.

# ప్రభుత్వ విధానాల వల్లే రైతు ఆత్మహత్యలు

## హామీల అమలుకు కొట్లాడుదాం: కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 18:** 'పంట ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉన్న తెలంగాణ ఈ రోజు రైతు ఆత్మహత్యల్లో ప్రథమ స్థానంలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలే ఇందుకు కారణం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రైతు జాదవ్ నాగోరావ్ ఐసీఐసీఐ బ్యాంకు శాఖకు వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం పట్ల శనివారం ఓ ప్రకటనలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. రుణమాఫీ చేయకుండా తప్పించు కునేందుకు సర్కారు ప్రయత్నిస్తుండటమే రైతుల ఆత్మహత్యలకు కారణమన్నారు. అధికారంలోకి రాగానే 2 లక్షల రుణమాఫీ చేస్తానన్న సీఎం రేవంత్ మాట తప్పడంతోనే నాగోరావ్ బలయ్యారన్నారు. ఈ ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని, రైతు కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దామని, హామీలు అమలయ్యేవరకు కొట్లాడుదామని, రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు.

# 21న నల్లగొండలో రైతు మహాధర్నా

## హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ఉమ్మడి జిల్లా నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలి

## మూడు జిల్లాల బీఆర్ఎస్ అధ్యక్షుల పిలుపు



**నల్లగొండ, జనవరి 18:** కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 21వ తేదీన నల్లగొండలోని గడియారం సెంటర్‌లో రైతు మహాధర్నాను నిర్వహిస్తున్నట్టు నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, రాజ్యసభ మాజీ సభ్యుడు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, గాదరి కిషోర్, నోముల భగత్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి జగదీషరెడ్డి రానున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ పేరుతో మోసం చేసిందని, రైతుభరోసా రూ.15వేలకు హామీ ఇచ్చి రూ.12వేలకు తగ్గించిందన్నారు. వ్యవసాయరంగంతో పాటు గృహాలకు విద్యుత్ కోతలు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. త్రీఫేస్ విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియడం లేదని, యాసంగికి యూరియా కొరత మొదలైందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయాంలో రైతులను రాజును చేయాలని చూస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులను దగా చేస్తోందన్నారు. బీఆర్ఎసకు అధికారం ముఖ్యం కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము ముందుకు పోతామన్నారు. రేవంత్ సర్కారు రైతులను మోసం చేసిందని 420 హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై దాడులు చేసేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నిరంజన్ వలీ, కటికం సత్తయ్యగౌడ్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాసరెడ్డి, తండు సైదులు గౌడ్, కొండూరు సత్యనారాయణ, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, జమాల్ ఖాద్రీ, మైనం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 3,500కోట్ల భారీ పెట్టుబడులతో.. గ్లోబల్ డేటా సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లో ఎస్‌టీటీ క్యాంపస్ ఏర్పాటుతో దేశంలోనే అతిపె ద్ద డేటా సెంటర్లలో ఇది ఒకటిగా నిలుస్తుందని రాష్ట్ర సర్కారు భావిస్తోంది. రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎస్‌టీటీ గ్రూపు ముందుకు రావడం, తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలను.. ప్రపంచస్థాయి అనుకూలతలను నిదర్శనమని చాటిచెబుతోంది. ఈ కంపెనీ పదేండ్లలో మన దేశంలో ఒక గిగావాట్ సామర్థ్యానికి విస్తరించాలనే లక్ష్యంతో తెలంగాణలో పెట్టుబడులు పెడుతోంది. దశాబ్దంలో ఈ కంపెనీ దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

### గౌరవంగా భావిస్తున్నాం

తెలంగాణతో కలిసి పనిచేయటం గౌరవంగా భావిస్తున్నాం. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహకంగా ఉన్నాయి. ప్రభుత్వం అందించే సహకారంతో ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన వంటి ఉమ్మడి లక్ష్యాలు నెరవేరుతాయి. **- బ్రూనో లోపెజ్, ఎస్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో**

### ఏఐ ఆవిష్కరణల్లో హైదరాబాద్ కీలక పాత్ర

ప్రపంచానికి హైదరాబాద్ డేట్ హబ్‌గా మారుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగంలో వస్తున్న వినూత్న ఆవిష్కరణల్లో హైదరాబాద్ ముఖ్యమైన కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఈ కంపెనీ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను విస్తరించనుంది.

**- దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి**

# సెమీకండక్టర్ హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూల పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సా హకాలను గురించి తెలిపారు. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి.

**ఈ ఏడాది చివరలో హైదరాబాద్‌కు ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు**

సెమీకండక్టర్ పరిశ్రమను తెలంగాణకు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. పెట్టుబడులు పెట్టాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఏఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీకండక్టర్ల పరిశ్రమ ల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివరలో సింగపూర్ నుంచి ఎస్ఎస్ఐఏ ప్రతినిధుల బృందం హైదరాబాద్ రానుంది. ఇక్కడ పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించనుంది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ రౌండ్‌టేబుల్ సమావేశం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు తోడ్పడనుంది. తెలంగాణ- సింగపూర్ భాగస్వామ్యం రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. సమావేశంలో ఎస్ఎస్ఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రెటరీ సీఎస్ చుహతో పాటు రాష్ట్ర పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్యాంకులోనే రైతు బలవన్మరణం

(మొదటి పేజీ తరువాయి)

వాయిదాలు చెల్లిస్తున్నాడు. ఇటీవల పంట దిగుబడులు సరిగా లేక ఓ వాయిదా చెల్లింపులో జాప్యం జరిగి రూ.25 వేల మేర బకాయి పడ్డాడు. దీంతో రేణిగూడకు వెళ్లిన బ్యాంకు సిబ్బంది.. బకాయిలు చెల్లిం చాలని దేవ్‌రావ్‌ను వేధించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆదిలాబాద్‌లోని ఐసీఐసీఐ బ్యాంకుకు శనివారం వచ్చిన దేవ్‌రావ్.. బ్రాంచీ మేనేజర్‌ను కలిశాడు. ఆ తర్వాత ఆవేశంగా బయటకు వెళ్లిపోయి క్రిమిసంహారక మందు డబ్బాతో కాసేపటికి బ్యాంకుకు తిరిగొచ్చాడు. అనంతరం బ్యాంకులోనే ఆ మందు తాగి అస్వస్థతకు గురై అక్కడే కూర్చున్నాడు. బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది దేవ్‌రావ్‌ను గమనించినా.. ఆస్పత్రికి తరలించే లోపే అక్కడే కుప్పకూలిపోయి ప్రాణం విడిచాడు. ఇదంతా బ్యాంకు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. రైతు ఆత్మహత్యపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి వివరాలు సేకరించారు. అలాగే, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న కూడా బ్యాంకు వద్దకు చేరుకుని జరిగిన ఘటనపై ఆరా తీశారు.

ఇక, దేవ్‌రావ్ ఆత్మహత్య సంగతి తెలిసి బ్యాంకు వద్దకు వచ్చిన అతని కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఎమ్మెల్యే పాయల శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్‌రెడ్డి.. బ్యాంకు అధికారులతో నాలుగైదు గంటల పాటు చర్చలు జరిపారు. అయితే, దేవ్‌రావ్ తీసుకున్న రూ.3.50 లక్షల రుణమాఫీకి, దేవ్‌రావ్ కుమారుడికి ఆరు నెలల శిక్షణ ఇచ్చి బ్యాంకులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చేందుకు బ్యాంకు అధికారులు అంగీకరించారు. దీనికి దేవ్‌రావ్ కుటుంబం కూడా అంగీకరించడంతో ఆందోళన సద్దుమణిగింది.

# కొత్త దరఖాస్తుల స్వీకరణ

## కలెక్టర్లతో వీసీలో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల

**హైదరాబాద్, జనవరి 18:** అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్‌కార్డులు జారీ చేస్తామని పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియలని పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభల్లో దరఖాస్తులను స్వీకరించాలని, అలగే ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్‌కార్డుల లబ్ధిదారుల జాబితా, కులగణన సర్వే ఆధారంగా తయారు చేసినట్లు చెప్పారు. ఇదే ఫైనల్ కాదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు మంత్రులు కీలక ఆదేశాలు చేశారు.

# త్వరలోనే రాష్ట్ర బీజేపీ సారథి

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్ష నియామకమేనని తెలిపారు. మహిళలకు పార్టీ పదవుల్లో 33శాతం రిజర్వేషన్ విధా నం అమలు చేస్తున్నామని తెలిపారు. రాబో యే ఏ ఎన్నికల్లోనూ రాష్ట్రంలో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని తేల్చిచెప్పారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి చోటా తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని వెల్లడించారు.

### జీహెచ్ఎంసీలో లైట్లు వేసే పరిస్థితి లేదు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అలివికాని హామీలు ఇచ్చి కనీసం సంక్షేమ పథకాలను అమలు చేసే పరిస్థితుల్లో కూడా లేదని కిషన్‌రెడ్డి ఆరోపించారు. జీహెచ్ఎంసీలో 7 నెలలుగా కనీసం వీధిలైట్లు వేసేందుకు కూడా వారి వద్ద డబ్బులు లేవన్నారు. కేంద్రం వరంగల్, కొత్తగూడెం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులను నిర్మించేందుకు సిద్ధంగా ఉందని కానీ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణలో వెనకబడిందన్నారు. తాము కష్టపడి పసుపు బోర్డు తెస్తే తమ లేఖల వల్ల వచ్చిందని ఓ మంత్రి చెప్తున్నారని... లేఖలతో పసుపు బోర్డు వస్తుందా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఫ్ల ఓవర్ నిర్మిస్తే కనీసం భూసేకరణ కూడా చేయకుండా తెలంగాణ సర్కారు అభివృద్ధిని అడ్డుకుంటోందన్నారు. కేంద్రం నిబంధనల మేరకు ఉంటేనే మూసీకి నిధుల విడుదల ఉంటుందని తెలిపారు.



ఇండ్లు కూలగొట్టకుండా చేసే మూసీ అభివృద్ధిని తాము స్వాగతిస్తామన్నారు. హైడ్రా కొత్తదేం కాదని.. పేర్లు మార్చి ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు.

### ఉచిత పథకాలకు వ్యతిరేకం కాదు..

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఉచిత హామీలపై మాట్లాడుతూ.. తాము ఏనాడు ఉచితాలకు వ్యతిరేకమని చెప్పలేదన్నారు. అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం కరెక్టు కాదని, ఆదాయ, వ్యయాలపై అంచనా ఉండి పద్ధతి ప్రకారం ఉచితాలు ఇవ్వాలన్నారు.

### చిరంజీవి నా మిత్రుడు..

సినీ నటుడు చిరంజీవికి రాజ్యసభ అవకాశం కల్పిస్తారని జరుగుతున్న ప్రచారంపై కిషన్‌రెడ్డి స్పందించారు. చిరంజీవి తనకు ఎప్పటి నుంచో మంచి మిత్రుడని, ఆ పరిచయం వల్లే తమ ఇంటి కార్యక్రమాలకు హాజరైనట్లు వెల్లడించారు. రాజకీయాల్లోకి మళ్లీ వస్తారని తనకు తెలియద న్నారు. రాహుల్ గాంధీ తెలంగాణలో చేపట్టబోయే సంవిధాన్ బచావో పాదయాత్రపై మాట్లాడుతూ.. ఆయనకు రాజ్యాం గంలో ఎన్ని పేజీలున్నాయో కూడా తెలియదని ఎద్దేవా చేశారు.

### రింగ్ రైల్ సర్వేకు నిధులు ఇచ్చాం..

రీజినల్ రింగ్ రోడ్డు మొత్తం సర్వే పూర్తయితే దాని ప్రకారంగా రీజినల్ రింగ్ రైల్ నిర్మించేందుకు సర్వే చేసే అవకాశం ఉంటుందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేలు చెప్పారని పేర్కొంటూ ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చుకుంటూ పోతే సీపీఐ నారాయణ అన్నట్లుగా ఈ రోడ్డు బ్రేక్ డాన్స్ చేస్తుందని ఎద్దేవా చేశారు. తాము రింగ్ రైల్ సర్వే కోసం నిధులు విడుదల చేశామని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ఫైనల్ అలైన్‌మెంట్ ఇంకా ఇవ్వలేదన్నారు. మెట్రో రైల్ రెండో దశకు తాము సహకరిస్తామని తెలిపారు. సమావే శంలో బీజేపీ నేతలు ప్రకాశ్ రెడ్డి, ఎన్వీ సుభాశ్, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల పార్టీ బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని గుర్తు చేసారు. ఆరోగ్యశ్రీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి పది లక్షలకు పెంచామన్నారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు భట్టి కౌంటర్ ఇచ్చారు. ఆర్టీసీ బస్సు ఎక్కితే ఉచిత ప్రయాణం అమలవుతుందో లేదో తెలుస్తుందని చెప్పారు. అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంలోని మంత్రులు రోజుకు 18 గంటల పాటు పని చేస్తున్నారని తెలిపారు.

### అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని వినియోగించబోం

సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చామని, ఇప్పటికే రుణమాఫీ కోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని, ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు రూ.8400 కోట్లను జమ చేయబోతున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే, భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు డైట్ చార్జీలు పెంచకుండా గాలికి వదిలేస్తే తాము విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించి 40 శాతం పెంచామన్నారు. అలాగే 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలను పెంచినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని వివరించారు. తాము విలాసాలకు, అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని ఒక్క పైసా కూడా వినియో గించబోమని చెప్పారు. సంపదను సృష్టించి ప్రజలకు పంచడమే తమ సర్కారు లక్ష్యమన్నారు.

### సాగులో మొదటి స్థానం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పంటల సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రబీ సీజన్‌లో కూడా ఎక్కువ మంది రైతులు వరిని సాగు చేస్తున్నారని చెప్పారు. సాగు చేసే పంటలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అందుకే బడ్జెట్‌లో 35శాతం కేటాయించిందన్నారు. రైతుల కోసం తమ సర్కారు రైతు భరోసా, ప్రమాద భీమా అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జనక ప్రసాద్, ఎన్ఎస్‌డీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. నూతన విద్యుత్ పాలసీతో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని భట్టి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వ్యవసాయ, పారిశ్రామిక, గృహ అవసరాలకు నాణ్యమైన కరెంట్‌ను అందేస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ ముందు ఉన్న సవాళ్ళను అధిగమించి ప్రభుత్వం నిరంతరం నాణ్యమైన కరెంట్‌ను సరఫరా చేస్తోందన్నారు. గత మార్చి 8న 15,623 మెగావాట్ల పీక్ డిమాండ్‌ను తట్టుకొని విద్యుత్ సరఫరా చేసిన ఘనత రాష్ట్రానికి ఉన్నదన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు, కొత్తగా రానున్న పరిశ్రమల ఏర్పాటుతో పెరుగనున్న విద్యుత్ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని 2030 నాటికి 22,448 మెగావాట్లు, 2035 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ విద్యుత్ సరఫరా చేయడానికి కసరత్తు చేస్తున్నామన్నారు. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చి 2035 నాటికి రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందన్నారు. రాష్ట్రంలో 28 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నామని, దీని వల్ల రూ.8729 కోట్లను ప్రభుత్వం ఆర్థిక శాఖ నుంచి రైతుల పక్షాన డిస్కములకు చెల్లిస్తున్న విషయాన్ని గుర్తు చేసారు. గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు విద్యుత్ శాఖకు 1485 కోట్ల రూపాయలను చెల్లించామన్నారు.

# శిలాఫలకాలికే పరిమితమైన అభివృద్ధి

## కాంగ్రెస్ నాయకుడు జి.ఎల్ రమేష్ బాబు



సికింద్రాబాద్, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట్ డివిజన్లో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా, దయనీయస్థితిలో ఉన్నాయనీ, సమస్యలు చాలా సంవత్సరాలుగా అలానే మరుగున పడి ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మెన్ జి.ఎల్.రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారం కోసం 2021 తోపాటు 2023లో రెండు సార్లు నిధులు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ అధ్వర్యంలో కేటాయించుకుని రోడ్లు, డ్రైనేజీల మరమ్మత్తులకై బోయిగూడలో శిలాఫలకం సైతం ఆర్భాటంగా ఏర్పాటుచేసుకున్నారు, గానీ పనులనుమాత్రం గాలికొదిలేసారని రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇంతకుముందే రోడ్ల తోపాటు డ్రైనేజ్ వ్యవస్థ కోసం నిధులు ఆమోదించబడినపుడు ఎందుకు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కాంట్రాక్టర్ పనులను ఇప్పటివరకు ప్రారంభించలేదు అని ప్రశ్నించారు. ఈ దృర్య ప్రజల పట్ల ఎమ్మెల్యే కీ ఉన్న అశ్రద్ధ. నియోజకవర్గం మీద నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది అని రమేష్ ఎద్దేవా చేశారు.

మరొక నాయకుడు డా.శివకుమార్ లాల్ మాట్లాడుతూ పనులేవో మొదలుపెట్టినట్లు డ్రైనేజీ పైపులవీ వేయకుండా అస్తవ్యస్తంగా తవ్విపడేసి మరింత అధ్వాన్నస్థితికి చేర్చి డివిజన్ ప్రజలకు మరింత అసౌకర్యాన్ని కలుగజేసారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు బడ్జెట్ పై మాత్రమే ఆసక్తి చూపిస్తారు కానీ ప్రజల సమస్యల పరిష్కారం మీద కాదు అని అన్నారు. కార్యక్రమంలో పి. చంద్రశేఖర్, పండు గౌడ్, కృష్ణ ముదిరాజ్, అబ్దుల్ కలీమ్, కె.ఎల్.శ్రవణ్, శ్రీహరి, కృపాప్రసాద్, హరి, సునీల్, మహేశ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఖర్చులకు లయన్స్ క్లబ్ చేయూత

శేరిలింగంపల్లి, జనవరి 18(వాయిస్ టుడే): అనారోగ్యం తో బాధపడుతున్న మహిళకు లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ చేయూతనందించింది. చందానగర్ హుడా కాలనీ లో నిర్వహించిన కార్యక్రమంలో అల్మాస్ గూడ కు చెందిన ఉమాదేవి అనారోగ్యం తో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న క్లబ్ ఫౌండర్ అధ్యక్షుడు కొండ విజయ్, కో ఆర్డినేటర్ రమణ చేతుల మీదుగా బాధితురాలకు రూ 10 వేలను అందచేశారు. తమ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హెూప్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బర్కా మల్లేష్ యాదవ్, సింగిదారి రాజశేఖర్, మారం ప్రసాద్ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## రామంతాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కార్పొరేటర్ బండారు శ్రీవాణి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతిది):- ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి రామంతపూర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో రూపాయలు 40 లక్షల నిధులతో చేపడుతున్న వరద నీటి కాలువ పనులను, ప్రగతి నగర్ లో నిరూపయోగంగా వున్నా స్థలన్నీ పార్క్ గా అభివృద్ధి చేసి ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ డివిజన్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రామంతపూర్ డివిజన్లో 80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని త్వరలోనే పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజెపి అధ్యక్షులు బండారు వెంకట్ రావు, పసుల ప్రభాకర్ రెడ్డి,గంధం నాగేశ్వర్ రావు ,బిజెపి ప్రధాన కార్యదర్శులు సంకురి కుమార్ స్వామి, నారాయణ దాసు, పడిగం నగేష్, ప్రగతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ . కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారులు బి.వెంకట్ రెడ్డి, కోశాధికారి మురళీధర్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్,సభ్యులు వెంకటేశ్వరరావు, రాజగోపాల్, శ్రీకాంత్, ప్రభాకర్ యాదవ్, పరమేశ్వర్, వెంకట్ రెడ్డి, సత్యం, సాగర్, గంగాధర్, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, చిన్నబాబు, ఇంద్రసేనారెడ్డి, శాంతి నగర్ వాసులు రం నరసయ్య,వీణ తదితరులు పాల్గొన్నారు.




## ఐఐసీటీ డైరెక్టర్‌ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఐ ఐ సి టి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో వారి కార్యాలయంలో శనివారంరోజు సమావేశమయ్యారు. ప్రధానంగా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే దారి లో ఇరువైపులా ఐఐసిటి ఇన్సిట్యూట్ ఐఐసిటి క్వార్టర్స్ ప్రహరీ గోడల వల్ల ప్రధాన రోడ్డు ఇక్కడికి రాగానే బాటల్ నెక్ గా మారి ప్రతిరోజు ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డైరెక్టర్ దృష్టికి తీసుకుని రావడం జరిగిందన్నారు.ఇదే విషయమై సంబంధిత అధికారుల నుండి క్లియరెన్స్ ఇప్పించి రోడ్డు వెడల్పు చేసేలా చూడాలని డైరెక్టర్ ను కోరడమైనట్లు తెలిపారు. ఐ ఐ సి టి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే నుండి ఒక లెటర్ ఇవ్వమని కోరగా లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ బ్రాంచ్ గ్లోబల్ ఆర్ట్ వారి హాయ్ బడ్డీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- హబ్సిగూడ బ్రాంచ్ గ్లోబల్ ఆర్ట్ వారి హాయ్ బడ్డీ ఎగ్జిబిషన్ ను ఉప్పల్ కార్పోరేటర్ మందముల రజితా పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ పెయింటింగ్స్ ను నిర్వాహుకులతో కలిసి పరిశీలించారు. చిన్నారులు వేసిన పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయని,కేవలం చదువు- మార్కులు మీద ఒత్తిడి తెచ్చే ఈ రోజుల్లో చిన్నారులు తమ కళను ఇలా ప్రదర్శించడం గొప్ప విషయమని,ఇలాంటివి మరిన్ని విద్యార్థులకు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.





## ప్రభుత్వ పథకాలను - ప్రజలకు చేరవేయండి

### హైదరాబాదు జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం లో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన పాత్ర వహించాలని హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా గజటెడ్ ఉద్యోగుల సంఘం 2025 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాడ్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలు అమలు చేయడం లో గెజిటెడ్ ఉద్యోగులు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఉద్యోగులు వారధి లా పనిచేయాలని రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఉద్యోగులు చిత్త శుద్ధితో కృషి చేయాలని ఆయన పాల్గొన్నారు.



## నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 8 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

రాజేంద్రనగర్ 18 జనవరి (వాయిస్ టుడే): నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో 8కోట్ల 25 లక్షలతో మున్సిపాలిటీ సాధారణ నిధులతో పూర్తి గావించిన పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవాలు చేశారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గ్యానేశ్వర్ , టీపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి , గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్, నర్సింగి ఎ.ఎమ్.సి చైర్మన్ వేణు గౌడ్, నార్సింగ్ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మి శ్రీ మరియు కౌన్సిలర్లు కమిషనర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మా స్థలం కబ్జా చేశారు..

### వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సతీమణి

### గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



శేరిలింగంపల్లి, జనవరి 18(వాయిస్ టుడే): శేరిలింగంపల్లిలోని కొండాపూర్ లో తమకు చెందిన విలువైన భూమిని కబ్జా చేశారంటూ టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి భార్య గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొండాపూర్ లోని సర్వే నెంబర్ 87/2లో చింతల లక్ష్మమ్మకు చెందిన 6.23 ఎకరాల భూమిలో తాము 2.08 ఎకరాల భూమిని 2006లో కొనుగోలు చేశామని, ఆ తర్వాత తాము ఎల్ అండ్ టీ సంస్థకు లీజుకు ఇచ్చామని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 2022లో వారు ఖాళీ చేయడంతో అది ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇటీవల అనిల్ రెడ్డి అనే వ్యక్తి తమ భూమిని కబ్జా చేసి అక్కడ బోర్డు పాతారని, ఆ విషయం జనవరి 5న తెలిసి వారితో మాట్లాడి ఒరిజినల్ కోరామన్నారు. డాక్యుమెంట్ తీసుకురావాలని అయితే ఒరిజినల్ డాక్యుమెంట్లు చూపించడంలో వారు ఫెయిల్ అయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు.అదే స్థలంలో నరసింహ రెడ్డి అనే వ్యక్తి మళ్లీ కబ్జాకు యత్నిస్తున్నారని పేర్కొంటూ జనవరి 8వ తేదీన స్వర్ణలత రెడ్డి గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. భూమి కబ్జా చేసిన వారిలో ఒకరు రేవంత్ రెడ్డి సతీమణి పీఏ గజ్జల నరసింహ రెడ్డి(కొడంగల్), మరో వ్యక్తి మంత్రి దామోదర్ రాజా నరసింహ అల్లుడు అనీల్ రెడ్డి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. కబ్జా చేయడమే గాకుండా ప్రభుత్వ పెద్దల అండతో పోలీసులపై ఒత్తిడి చేసి వైవి సుబ్బారెడ్డి, అతని సతీమణి పై కూడా కేసు నమోదు చేయించారని పేర్కొన్నారు.



## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన సందీప్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ జిఎంఆర్ చేతుల మీదుగా సందీప్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి

**– కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి**



మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గొయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధాప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు ప్రస్తావిస్తూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీల ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.



## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే జాతీయ జెండా ఆవిష్కరణ, వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రదర్శనలకు అనుగుణంగా మైదానంలో ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మైత్రి మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.



## గొరిగే నరసింహ కురుమ మాతృమూర్తి దశదినకర్మకు హాజరైన కార్పొరేటర్లు

సికింద్రాబాద్/మేడిపల్లి, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నరసింహ కురుమ తల్లి దశ దినకర్మకు పీర్జాదిగూడ కార్పొరేటర్ కొడె పోచయ్య కురుమ, బోడుప్పల్ కార్పొరేటర్ భింగి జంగయ్య యాదవ్ హాజరై ఆయనను పరామర్శించి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా కురుమ యువ చైతన్య సమితి ఉపాధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ, కోఆర్డినేటర్ కానుగంటి వెంకటేష్ కురుమ, మునుగోడు ఇంచార్జ్ మందుల సత్యం, మేడిపల్లి మండల అధ్యక్షుడు మరాఠి శివేందర్ కురుమ, చెంగిచెర్ల కురుమ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల పర్వతాలు కురుమ, ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు శ్రీశైలం కురుమ, చండీశ్వర కురుమ సంఘం అధ్యక్షులు జోగు సోమయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించి ఆయనను పరామర్శించారు.



## ఓయూలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి**

**సిబిఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు**

సికింద్రాబాద్, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సామాజిక న్యాయానికి ఆద్యుడు, వెండితెర రారాజు, మాజీ ముఖ్యమంత్రి ,తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 29వ, వర్ధంతిని శనివారం రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీహెచ్డీ స్టూడెంట్ తలారి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిమ్న వర్గాలకు ,యువకులు రాజకీయ అవకాశాలు కల్పించిన గొప్ప రాజానీతిజ్ఞుడు అంటు కొనియాడారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి , రూ 2 రూపాయలకి కిలో బియ్యం , పేద విద్యార్థుల ఉచిత మధ్యాహ్నం భోజన పథకం తీసుకు వచ్చిన సంక్షేమ స్వప్నికుడు అన్నారు.కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.మహేష్ ,రాము, సాయి,సింధు,వినయ్ , బి.మహేష్ ,ప్రశాంత్, ప్రాణీత్ ,తాన్వేష్, విష్ణు, మహేష్ ,రాకేశ్, రాము, తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట కప్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా కేపీహెచ్బీ కల్చర్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట కప్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శేరి సతీష్ రెడ్డిని అభినందిస్తూ క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తుమ్మూ వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నరసింహ, కొండల్ రెడ్డి, రేష్మ, కుమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ నేత ప్రేమ్ కుమార్ నివాళులు

కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వసంత నగర్ కాలనీలో గల ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావ విగ్రహానికి కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,పాదం సూర్యా, పులగం సుబ్బు, బలిజేపల్లి శంకర్రావు, చాంద్ భాషా , గుమ్మడి ఉపేంద్ర, కిషోర్ మరియు కాలనీ వాసులు నందమూరి తారక రామారావు అభిమానులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు నివాళులు

కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ముసాపేట్ మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శ్రీహరినగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరినగర్ అధ్యక్షులు జయరాజ్, నాయకులు సప్పిడి శ్రీనివాస్ రావు, వెంకటేష్, భాస్కర్ రావు, కృష్ణా మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేసిన మహానేత ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీ డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి శేర్లింగంపల్లి పీఏసీ చైర్మన్ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పి ఏ సి చైర్మన పాల్గొని రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారని, అదేవిధంగా విద్య ఆరోగ్య ఉచిత బియ్యం పథకం పెట్టి ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో మేలు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన దేవినేని ప్రసాద్ రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు సంజీవరెడ్డి, చంద్రకాంత్ రావు, మేక శివరాం ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీధర్ రావు, కుమార్, సాయి కృష్ణ, రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, లింగం తదితరులు పాల్గొని ఎన్ టి రామారావు విగ్రహానికి నివాళులర్పించారు.

## నియోజకవర్గంలో నెలకొన్న అపరిస్కృత సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు కృషి

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

**బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు**



కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే) కూకట్ పపల్లి నియోజకవర్గంలోని రాజకీయ పురోగతి సవాళ్లపై చర్చించడానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వై.వేం నరేందర్ రెడ్డిని శనివారం పలువురు నేతలు ఆయన నివాసంలో కలిశారు. ఈ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై చర్చలో ఆయా ప్రాంత అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన అనేక ముఖ్య అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ పి.నాగిరెడ్డి, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్, ఏఎంసీ డైరెక్టర్ నర్సిమ యాదవ్, సుంకన్న, మరియు ఇతర ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. కలిసి, మా కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేయడం మరియు ప్రజల అవసరాలను సమర్థవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## ఓ విద్యార్థి అదృశ్యం



కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. కెపిహెచ్బి పోలీసులు తెలిసిన వివరాల మేరకు కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే డి. నాగరాజు తండ్రి చలపతిరావు (48) వ్యాపారం చేస్తూ నిజాంపేట్ రోడ్ కెపిహెచ్బి కాలనీలో నివసిస్తున్నాడు. నాగరాజు కొడుకు డి వంశీకృష్ణ (17) ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు . తండ్రి కుమారుడు వంశీకృష్ణను మందలించడంతో ఈనెల 17వ తేదీన ఇంట్లో నుండి వెళ్లినట్లు ఫిర్యాదు దారుడు పేర్కొన్నారు. బంధువులు, ఇతర ప్రాంతాల స్నేహితులను అడిగినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో తాము కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎవరైనా వంశీకృష్ణను గుర్తు పడితే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని కోరారు.



## శ్రీ సాయిబాబా సేవ ప్రచార మందిరం నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జనవరి 18(వాయిస్ టుడే): శ్రీ సాయిబాబా సేవ ప్రచారంలో మందిరం నూతన సంవత్సర క్యాలెండర్ ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించినవారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా జీవిత నడవడిలో బోధనలలో రెండు మతాలను అవలంబించి సహాయోగము కుదర్చడానికి ప్రయత్నించారు సాయిబాబా మసీదులో నివసించారు గుడిలో సమాధి అయ్యారు రెండు మతాల పద్ధతులను తన బోధనలో అవలంబించారు ఈయన రెండు సాంప్రదాయాల యొక్క పదాలను చిత్రాలను ఉపయోగించారు ఇతని వాక్యాలలో ముఖ్యమైనది శ్రద్ధ సబూరి ప్రధానంగా హిందూ సాంప్రదాయానికి చెందిన భక్తులు సాయిబాబాను శివుని దత్తాత్రేయని అవతారం అయినా సద్గురువుగా భావిస్తారు సాయిబాబా బోధనలో ప్రేమ కరుణ దానం సంతృప్తి శాంతి దైవారాధన గురు పూజ ముఖ్యమైనవి అద్వైతం భక్తి మార్గం ఇస్లాం సాంప్రదాయాలు సాయిబాబా బోధనలోను జీవనంలోనూ మిళితమై ఉన్నాయి దేశవ్యాప్తంగా సాయిబాబాను దైవ స్వరూపునిగా గుర్తించి ఆరాధిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయిబాబా సేవ ప్రచార మందిరం వ్యవస్థాపకుడు వెంకటేశ్వర రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఉప్పు రామకృష్ణ నివాళులు

కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్బంగా మూసాపేట్ డివిజన్ లో మూసాపేట్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ ముఖ్య అతిధిగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోటి లింగాల నగేష్, సావిత్రి, కోటేష్ కార్యక్రములో తుము సాగర్, కొత్తపల్లి రాము గౌడ్, అనిల్, రామారావు, బాబు రావు, బాలయ్య, శేఖర్, మల్లేష్ యాదవ్, రమణ, ఎండీ నబీ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ స్వగృహలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

### అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, జనవరి 18 (వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఉన్న అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధి పనులపై మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి అంగారిక టౌన్‌షిప్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంగారిక టౌన్‌షిప్‌లో 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వంటి ప్రాథమిక మౌలిక వసతులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చేశారు. భగీరథ పైప్‌లైన్ రోడ్డు మధ్యలో విస్తరించినందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు. అంగారిక టౌన్‌షిప్‌ను సుందరీకరించడంలో భాగంగా రోడ్ల మధ్య డివైడర్లు ఏర్పాటు చేసి, పూల మొక్కల నాటకం చేపట్టాలని సూచించారు. ప్రజల కోసం ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ చర్యలు అత్యంత అవసరమని అధికారులకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,అంగారిక టౌన్‌షిప్ వాసుల సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, పెండింగ్ పనులు సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మా బాధ్యత అని తెలిపారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధికి సంబంధించిన అన్ని చర్యలను వేగంగా పూర్తి చేసి అంగారక వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుధారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, దావు సంపత్ రెడ్డి, పోలు రాము, మాచర్ల శ్రీనివాస్, సాధిక్, అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత గోలి చంద్రారెడ్డి దుర్మరణం

### ప్రమాదస్థలిని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, జనవరి 18 (వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి చంద్రారెడ్డి (55) దుర్మరణం చెందారు. బైక్ పై వెళు తున్నప్పుడు కారు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకున్నారు. శోక సముద్రంలో మునిగిపోయిన చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. అంతేకాకుండా చంద్రారెడ్డి ఆకస్మిక మృతిపట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే సత్వరమే శవ పంచనామా జరిపించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ప్రమాదస్థలిని సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వీరచంద్రారెడ్డి, తిరుపతి, నోముల అనిల్ ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించండి

### అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో జీతాలు పెండింగ్



కరీంనగర్, జనవరి 18 (వాయిస్ టుడే): ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి షానిటేషన్, పేషేంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కరీంనగర్ ప్రధాన ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేసి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే కార్మికులకు జీతాలు పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు బిల్లు రావాల్సి ఉండగా అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా కేవలం 330 బెడ్లకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని అన్నారు. ఈ సమస్యపై గత ఐదు నెలలు క్రితం సమ్మె కూడా చేశామని సమస్య పరిస్కారం చేస్తామని ఆసుపత్రి సూపరిండెంట్ హామీ కూడా ఇచ్చారాని అన్నారు. కానీ ఎక్కడ సమస్య అక్కడే ఉన్నదాని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు రాకపోవడం వల్ల ఆసుపత్రి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయి,కిరాణ సామాను, స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. కానీ అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యాహరించడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆర్థికశాఖ నుంచి 542 బెడ్లకు బిల్లు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే కార్మికులను అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరెట్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి




కరీంనగర్, జనవరి 18 (వాయిస్ టుడే): ప్రజా పోరాటాల రథసారథి, కష్టజీవుల గొంతుక భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలు జనవరి 25నుండి 28వరకు సంగారెడ్డి పట్టణంలో జరగబోతున్నాయని, 25న సంగారెడ్డిలో జరుగు భారీ ప్రదర్శన ర్యాలీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ముకుందలాల్ మిశ్రా భవన్లో సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో దేశ సంపదను కార్పొరేట్లకు పప్పు బెల్లాల ధారా దత్తం చేస్తుందన్నారు. నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన దేశ సంపదను అప్పనంగా అప్పగించారన్నారు.దేశంలో మహిళలపై మైనార్టీలపై దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన నికరంగా పోరాడుతుందన్నారు. ఇచ్చిన హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తుందన్నారు. అనునిత్యం కష్టజీవుల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా శాఖా మహాసభ నుండి మొదలుకొని రాష్ట్ర మహాసభ జరుపుకుంటున్నామన్నారు.

ఈ మహాసభలలో కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, మధ్యతరగతి వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను,చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచి, అవి సాధించేవరకు పోరాడుతామన్నారు.రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. ఈ మహాసభల విజయవంతం కోసం ప్రజలు మేధావులు అభ్యుదయవాదులు ప్రగతిశీల వర్గాలు చేదోడు వాదోడుగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, డి. నరేష్ పటేల్, కోనేటి నాగరాణి జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, కాం పెల్లి అరవింద్, కే సాగర్ పాల్గొన్నారు.



## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**25 శాతం రేషన్ కార్డుల జారీ చేసి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ సర్కార్.**

**అర్హులకు మొండిచేయి చూపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.**

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి, జనవరి 18 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న అల్పాదాయ వర్గాల వారికి అరకొరగా కేవలం 25 శాతం మందికి మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసి చేతులు దులుపుకోవడం పట్ల బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు గ్రామ పెద్దలు, మరియు బీజేపీ నాయకులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పంపమని వినతి పత్రం అందచేశారు.రాగంపేట గ్రామంలో 290 మంది దరఖాస్తు చేస్తే 69 మందికి మాత్రం వచ్చాయని చెబుతూ మిగిలిన వారికి ప్రభుత్వ అధికారులు మొండి చేయి చూపిస్తున్నారని చొప్పదండి మండలములో మూడువేల మంది రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేస్తే 790 మంది తో జాబితా విడుదల చేసి మమ అనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డు లు జరీచేయలేదని విమర్శిస్తున్న స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అల్పాదాయ వర్గాలు అందరికీ రేషన్ కార్డులు అందచేస్తారని భావించామని కానీ రేవంత్ రెడ్డి పాలన రేషన్ కార్డులు ఇవ్వలేని పాలనగా తయారయ్యిందని ఎద్దేవా చేసారు.అత్యంత ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో 20% కుటుంబాలు రేషన్ కార్డు సమస్యలతో సతమతమవడం రాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్థ పాలనకు తార్కాణమని రేషన్ కార్డు లేకపోవడంతో విద్యార్థుల స్కాలర్షిప్ లు,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ యోజన లాంటి పథకాలు కూడా వర్తించే పరిస్థితి ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు ఎరుకల తిరుపతి గౌడ్,యాంసాని మల్లేష్,బొమ్మరవేని సంతోష్,సిరవేణి సమత, అలిశెట్టి మల్లేశం, దీకొండ అనిల్ కుమార్, పెరంపవన్, రాచకొండ లక్ష్మణ్,దుర్మట్ల శైలజ, నీలం మమత, బొమ్మరవేని రవి, అయితరవేణి స్వప్న, అయితరవేని కనకలక్ష్మి, దయ్యాల మౌనిక, కత్తెర్ల రాములు, బోనగిరి నవీను, గొల్లపల్లి మునీందర్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, భూత గడ్డల సంతోష్, ఈర్ల నవీన్ పాలనకుల మునిందర్, సింగసాని సంతోష్, దీకొండ అనుష యమ లక్ష్మణ్, కొత్తపెల్లి కళ్యాణి, కొత్తపెల్లి రజిత పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం కేజీబీవీని సందర్శించిన తాసిల్దార్ సునీతా

**కోతుల బెడద లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం**

**మెనూ బోర్డు ప్రకారం విద్యార్థినులకు ఆహారం అందించాలి**

**పాఠశాల ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**



ముదిగొండ మండలం జనవరి 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్ సందర్శించారు పాఠశాల ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థినులకు మెనూ ప్రకారం శుచి, రుచిగా భోజనం అందించాలని అన్నారు. సిబ్బందికి పలు విషయాలపై సూచనలిచ్చారు అనంతరం విద్యాలయంలో కోతుల బెడద ఉండడంతో కోతుల బెడద లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇందిరా,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాల కీర్తిని ఖండాంతరాలకు వ్యాపింప చేసిన ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

### కల్యాడపు ఆగయ్య డిమాండ్



కరీంనగర్, జనవరి 18 (వాయిస్ టుడే): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29.వ వర్ధంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఇంచార్జి కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు గొప్ప నటుడు, గొప్ప నాయకుడు అని, చిత్ర పరిశ్రమ నుండి రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది మాసాల్లోనే ఎన్నికల్లో తిరుగు లేని విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన కాంగ్రెసేతర తొలి ముఖ్యమంత్రి అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను, హామీలను అమలు చేసిన ముఖ్యమంత్రిగా దేశ రాజకీయాల్లోనే చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు అని. స్థానిక సంస్థల్లో బడుగు బలహీనర్గాలకు రిజర్వేషన్ తెచ్చి రాజ్యాధికారం కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టి పేదలకు పట్టెడన్నం పెట్టి కడుపులు నింపిన ముఖ్యమంత్రి ఎన్.టీ.ఆర్ అన్నారు. తెలుగు నేల ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింప జేసిన ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డును ప్రకటించకపోవడం అత్యంత దురదృష్టకరం అని,ఇప్పటికైనా ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే పద్మ అవార్డులతో పాటు ఎన్.టీ.రామారావుకు భారతరత్న ప్రకటించాలని కళ్యాడపు ఆగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నునావతు అనసుర్య నాయక్,రోడ్డ శ్రీనివాస్,దామేర సత్యం, సంధభోయిన రాజేశం, నాగుల బాలగౌడు, ఎర్రవెల్లి రవీందర్, ఎలిమిల్ల కిషన్, రోడ్డ శ్రీధర్, ఇట్ట మల్లేశం, తాటికోడ శేఖర్, ఆకుల కాంతయ్య,దాసరి రామకృష్ణరెడ్డి,సాన రామేశ్వర్ రెడ్డి, కుంబాల కిష్టయ్య, ఎర్రవెల్లి వినీత్,సర్దార్ జోగెందర్ సింగ్, ఎల్.భాస్కర్ శర్మ, వెల్మల లక్ష్మణ్ రావు, పేరుమాండ్ల సతీష్, ఏం.డి.జెలిలోద్దీన్, బొగ సీతయ్య, బుర్ర రామచంద్రం గౌడ్, శంకర్ నాయక్, కల్లిపెల్లి లచ్చయ,కుమ్మరి ధర్గయ్య,కొత్త కొండ చంద్రయ్య, పౌల్, సిద్ధం నర్సయ్య, మేకల రాయమల్లు, సిరిపురం నారాయణ,కన్నం లక్ష్మణ్, పిట్టల నర్సయ్య పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాలి

చొప్పదండి, జనవరి 18 (వాయిస్ టుడే): ఇటీవల చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు మాజీ ఎంఎల్ఏ స్వగృహం బూరుగుపల్లికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, మాజీ జడ్పీటీసీ తాళ్లపేల్లి శేఖర్ గౌడ్, శాతరాజు యాదగిరి, జెల్లోజి శ్రీనివాస్,ఎరుకల శ్రీనివాస్,గడ్డం ప్రశాంత్ రెడ్డి, బొంకురి మోహన్, నారదాసు వసంతరావు, చుక్క శ్రీను,పిట్టల శ్రీను, వోడ్నల రాజు,జెల్లోజు శ్రీనివాస్,సేతు చంద్రశేఖర్, ఆఫ్రోజ్, గణేష్, నతిన్,అన్వేష్,సాయికృష్ణ పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ తహశీల్దార్ సునీతా



ముదిగొండ మండలం జనవరి 18 వాయిస్ టుడే : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల లిస్టులో పేరు రానివారు ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని ముదిగొండ మండల తహసిల్దార్ సునీతా ఎలిజిబెత్ ఒక ప్రకటనలో తెలిపారు రేషన్ కార్డుల సర్వేలో వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

# ప్రశాంతమైన మనసుతో, భక్తి ప్రపత్తులతో ఉమ్రా చేయాలి

## మహమ్మద్ హాఫీజ్ జవ్వాద్ అహ్మద్



ఖమ్మం జనవరి 18 ( వాయిస్ టుడే): పవిత్ర స్థలాలు అయినా మక్కా మదీనాలో ఉమ్రా యాత్రికులు ప్రశాంత చిత్తంతో భక్తి ప్రపత్తులతో తమ యాత్రను పూర్తి చేయాలని తవాఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ , హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ నిర్వాహకులు మహమ్మద్ హాఫీజ్ జవ్వాద్ అహమ్మద్ పేర్కొన్నారు. మక్కా , మదీనా ప్రాంతాలకు ఈనెల 20 వ తేదీన హైదరాబాద్ నుండి తెల్లవారుజామున 5 గంటలకు బయలుదేరనున్న ఉమ్రా యాత్రికులకు శనివారం మధ్యాహ్నం ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ లో గల మదర్శ తు ల్ హుదా లి ల్ బనాత్ లో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ముస్లిం వ్యక్తి మక్కా సందర్శన , కాబా దర్శన భాగ్యం కోసం పరి తప్పిస్తుంటారని అలాంటి చోట యాత్రికులు ప్రశాంత చిత్తం తో , భక్తి ప్రపత్తుల మధ్య ప్రార్థనలు , దివ్య ఖురాన్ పఠనం చేయాలని సూచించారు. అదేవిధంగా మానవాళి చిట్టచివరి ప్రవక్త మహమ్మద్ ప్రవక్త జన్మస్థలం అయినటువంటి మదిన లో కూడా యాత్రికులు ప్రశాంత వాతావరణంలో యాత్రను పూర్తి చేసుకోవాలని కోరారు. తాము ఇంతవరకు చేసిన పాపాల ప్రాయశ్చిత్తం కోసం దువా చేయాలని తెలిపారు. యాత్ర లో శిక్షణ సందర్భంగా చేసిన సూచనలను మర్చిపోకుండా సమయపాలన పాటిస్తూ ముగించాలని అన్నారు. తమ ప్రార్థన లో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి , ప్రపంచ మానవాళి అభివృద్ధి , అభ్యున్నతి కు , ముఖ్యంగా పాలస్తీనా – ఇజ్రాయిల్ యుద్ధం సమసి పోవాలని , భారత దేశంలో శాంతి , సౌహార్ధిక వాతావరణం , పరమత సహనం వర్ధిల్లాలని కోరుకుంటూ , వేడుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యాత్రికులకు తలా రెండేసి బ్యాగులను ట్రావెల్స్ తరఫున నిర్వాహకులు పంపిణీ చేశారు. తొలుత హాఫీజ్ అబ్దుల్ హమీద్ దివ్య ఖురాన్ పఠనం తో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది.



## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మహా అన్నదానం

ఖమ్మం జనవరి 18 ( వాయిస్ టుడే): స్వర్గీయ ఎన్.టి.రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇంద్రనగర్ సెంటర్లో మైసమ్మ గుడి వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, తెలుగుదేశం అభిమానులు ఎన్టీఆర్ అభిమానులు విశేషంగా పాల్గొన్నారు. ఇక్కడ అన్నదాన శిబిరం దగ్గరికి వివిధ పార్టీల నాయకులు హాజరై అన్నగారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలుగు దేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, పార్టీ జిల్లా నాయకులు వనమా వాసు, పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ లు హాజరైనారు. ఈ కార్యక్రమం లో గడిపుడి వెంకటేశ్వర్లు, రాయల్ కోటీశ్వర రావు, నాగార్జున శ్రీనివాస్, మళ్ళెంపాటి అప్పారావు, వడ్డే విజయ్, గుడిపూడి నాగేశ్వరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, సిహెచ్ రాజేశ్వరి, కమతం సురేష్, మల్లెమ్పాటి లహరిన్, నల్లమోతు సత్యనారాయణ, పద్మ నాబుల నారాయణ రావు దొడ్డ కృష్ణారావు, తూము రాధాకృష్ణ, రాయల రమేష్, జట్ల శ్రీను, చావా రామారావు, చావా అజయ్ వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ

ముదిగొండ మండలం జనవరి 18 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో శనివారం బీసీ వెల్ఫేర్ నేల కొండపల్లి ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు కల్లు గీస్తున్న గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ట్రైనర్స్ ట్రైనింగ్ ఇచ్చి వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కిట్లు గీత కార్మికుల రక్షణకు దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు ఈ రక్షణ కవచాలు ఎంతో మేలు చేకూరుస్తాయని అన్నారు. అనంతరం కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ట్రైనర్స్ ఆలూరి కోటయ్య, నోముల వెంకన్న, మొక్క నాగేశ్వరరావు, వంగా పవన్, మరికంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలతో 50 మంది గీత కార్మికులకు ట్రైనింగ్ ఇచ్చి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్,ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు,మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, న్యూ లక్ష్మీపురం కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామి పలు సొసైటీల అధ్యక్షులు మరియు కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## ఖమ్మం విద్యుత్ ఎస్ఇకి ఆర్టిజన్ జేఏసీ మెమోరాండం

### 20 నుండి నిరాహార దీక్షలు ప్రారంభం



ఖమ్మం, జనవరి 18 ( వాయిస్ టుడే ): విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి పని చేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్ , కంప్యూటర్ ఆపరేటర్లు ను ఆర్టిజన్ అనే పేరుతో సంస్థలో విలీనం చేసుకుని 6సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వారికి ఎలాంటి పూర్తిస్థాయి ఉద్యోగ హక్కులు ఇవ్వలేదు . ఇకనైనా హక్కులు ఇవ్వాల్సినదిగా కోరుతూ అర్హత బట్టి వివిధ పోస్టులలో కన్వర్షన్ చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర వ్యాప్తము గా ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజులు ఎస్ఇ ఆఫీసుల వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగనున్నాయి . వీటికి మద్దతు కోరుతూ అధికారులకు కార్మిక నాయకులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఎస్ఈ.సురేందర్ , డివిజనల్ ఇంజనీర్లు రామారావు , నాగేశ్వరరావు , ట్రాన్స్కో స్ ఈ వారికి వినతి పత్రంములు ఇవ్వడం జరిగింది . యూనియన్లకు అతీతంగా జరిగే రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసినదిగా జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు పిలుపునివ్వడం జరిగింది . అనేక సంవత్సరాలు తరబడి విద్యుత్ శాఖలో ఎదుగు బోదుగు లేకుండా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకి ఏపీఎస్సీబీ రూల్స్ అమలు చేసి , కన్వర్షన్ చేయాలని సంస్థలో అవకాశం కల్పించాలని దీనికి అందరూ కలిసి రావాలని తెలియజేయడం జరిగింది . ఈ ప్రభుత్వమైన ఆర్టిజన్ ల బాధలు అర్థం చేసుకుని తగు న్యాయం చేయాలని కమిటీ కోరినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ గంటా శ్రీనివాసరావు , శ్రీకాంత్ , ఎల్. వి కృష్ణారావు , సంధ్య , ఖైరున్నీస , స్వప్న , నాగలక్ష్మి , రజిని , హరిత , గ లు పాల్గొన్నారు . వివిధ కార్మిక సంఘ నాయకులైన టీ.శేషగిరి రావు , ఎం .సత్యనారాయణ రెడ్డి ,ఎం.ప్రసాద్ , ముడిక శ్రీనివాస్ , బి.ఉపేందర్ , చెన్నారావు తదితరులను కలిసి మద్దతు ఇవ్వవలసినదిగా కోరడం జరిగింది.

## అంతా నా ఇష్టం తగ్గేదెలే...

### లెవెలింగ్ పేరుతో ఆగని అక్రమ గ్రానైట్ రాళ్ల రవాణా పట్టించుకోని అధికార యంత్రాంగం



ముదిగొండ మండలం జనవరి 18 వాయిస్ టుడే: మట్టి గ్రానైట్ రాళ్లు మాఫియా అక్రమంగా బరి తెగిస్తోంది మండల పరిధిలో అక్రమంగా తరలింపు మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగిపోతోంది ఎవరు ప్రశ్నించినా అడ్డుకున్నా అగేది లేదన్నట్లుగా యథేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతోంది పత్రికా కథనాలలో వచ్చినా అధికారుల్లో స్పందన కరువైంది. మండల పరిధిలో వెంకటాపురం గ్రామంలో అక్రమ గ్రానైట్ రాళ్ల మాఫియా తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి విచ్చలవిడిగా రాత్రులు బ్లాస్టింగ్‌లు కొనసాగిస్తున్నారు 240 ప్రోక్లైన్ సాయంతో గ్రానైట్ రాళ్లను బయటకు తీస్తున్నారు అయినా క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి కూడా చూడటం లేదు అర్ధరాత్రి పూట మట్టి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు చూసేవారికి మట్టే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వారికి కోట్ల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది నడిపిస్తున్నదెవరు ..? దీనికి అడ్డుకట్ట వేసే శాఖ ఎవరిది ..? ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా పట్టించుకునే నాథుడే లేడా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి నల్లగొండ జిల్లా కమిటీ నియామకం

### పత్రాలను అందజేసిన బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి



మిర్యాలగూడ జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు ల ఇరువురి చేతులు మీదుగా నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొమ్మరాజు నాగమణి,నల్లగొండ జిల్లా కార్యదర్శి చెవల వెంకటేశ్వర్లు,మిర్యాలగూడ పట్టణ కార్యదర్శిగా నక్క వెంకన్న లను అధికారికంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ రిజర్వేషన్ల ద్వారా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బిసి అభ్యర్థులకు మా బీసీ రాజ్యాధికార సమితి నుండి పూర్తి సంపూర్ణ మద్దతు ద్వారా వాళ్లని గెలిపించుట కొరకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ... బీసీలంతా ఇకనైనా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు జనాల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు కొమ్మరాజు నాగమణి వెంకటేశ్వర్లు నక్క వెంకన్న బంటు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ సర్వేలో పాల్గొన్న తహశీల్దార్, ఎంపీడీఓ, ఏవో

ముదిగొండ మండలం జనవరి 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు కొత్త పథకాలు గురించి ఫీల్డ్ సర్వే జరుగుతుండడంతో సర్వే సమగ్రంగా నిర్వహిస్తున్నారా లేదా అని చిరుమర్రి,న్యూ లక్ష్మీపురం, సువర్ణాపురం,పెద్ద మండవ తదితర గ్రామాల్లో రైతు భరోసా,వ్యవసాయ భూములను,వెంచర్లను పర్యవేక్షిస్తూ ఫీల్డ్ సర్వే ని పరిశీలించిన తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి,మండల వ్యవసాయాధికారి వేణు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెరిఫికేషన్‌లో భాగంగా అధికారులు ఇండ్లకు సర్వే కోసం వస్తారని.. గ్రామ ప్రజలు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. గ్రామ కార్యదర్శి ద్వారా ప్రజలకు ఇప్పటికే సమాచారం తెలియజేసినట్లు తెలిపారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్,ఏఈఓ లిఖిత,గ్రామ పంచాయితీ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.

## తెలుగోడి ఆత్మాభిమాన ప్రతీక ఎన్టీఆర్



ఖమ్మం, జనవరి 18 ( వాయిస్ టుడే ): తెలుగు ప్రజల ఆత్మాభిమాన ప్రతీక ఎన్.టి.ఆర్ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. శనివారంమాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి కృష్ణ నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని తెలిపారు. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టించారన్నారు. 1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు..ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామనాథం తాళ్లూరిజీవన్,వాసు,పులిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాల్టీ ఏర్పాటుపై హర్షం

ఖమ్మం, జనవరి 18 ( వాయిస్ టుడే): ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను విడదీసి ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం పై జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచి పరిణామం చోటు చేసుకుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మున్సిపాలిటీ ఉండి ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే లేదన్నారు. దాన్ని గుర్తించిన మంత్రి పొంగులేటి తీసుకున్న నిర్ణయంపై మున్సిపాలిటీలోని గ్రామాల ప్రజల సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీ నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జోడెద్దుల గుర్రంలా పరిగెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం త్వరితగతిన మున్సిపాలిటీ ఏర్పాటు చేసి కార్యాలయాన్ని నిర్మించాల్సిందిగా అధికారులను కోరారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.




## ఆచరణకు నోచుకోని ప్రజాపాలన దరఖాస్తులు

### ఈనెల 22న సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ఖమ్మం, జనవరి 18 ( వాయిస్ టుడే): ఖమ్మం నగరంలోని ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు ఆచరణకు నోచుకోవడం లేదని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం ఆరోపించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన పేరుతో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారని, దీంతో పాటు ఆన్లైన్లలో కూడా ప్రజలు ధరఖాస్తులు చేసుకున్నారని, కాని ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డుల సర్వే చేస్తున్నరని ఇది సరికాదన్నారు. ఖమ్మం నగరంలో కేవలం 5,295 ధరఖాస్తులను మాత్రమే సర్వే చేస్తున్నరని ,కాని రేషన్ కార్డుల కోసం ప్రజా పాలన, ఆన్లైన్లో చేసుకున్న వాటిని సర్వే చేయడం లేదన్నారు. నగరంలో సుమారు 20 వేల మంది రేషన్కార్డుకు అర్హులు ఉన్నరన్నారు. అన్ని దరఖాస్తులను కలిపి ప్రభుత్వం సర్వే చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో గతంలో సుమారు ఐదు వేల మంది పేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చిందని ,కాని వారికి ఇంత వరకు ఇంటి స్థలం చూపించలేదన్నారు. వారికి ఇంటి స్థలాలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నగరంలో 58 వేల మంది ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వారికి ఇళ్ళు మంజూరు చేసి ఇంటికి కోసం ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలను విడతల వారిగా కాకుండా ఒకే సారి చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుభరోసా కింద ప్రతి ఏకరాకు రూ. 15 వేలు ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున సర్వేలలో రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ జబ్బార్, ఎస్కె మీరా సాహెబ్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, వన్ టౌన్ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, టూ టౌన్ కార్యదర్శి బాడపట్ల సుదర్శన్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను , అర్బన్ మండల కార్యదర్శి బత్తుల ఉపేందర్, నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 19 జనవరి 2025

# కొత్త రేషన్ కార్డు సర్వే ప్రక్రియలో గందరగోళం

## – సర్వే లిస్టులో పేర్లు రాలేదంటూ దరఖాస్తుదారుల ఆవేదన

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో జనవరి 18 ములుగు జిల్లా మంగపేట :గత బి ,ఆర్ ,ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు కొత్త రేషన్ కార్డుల ప్రస్తావన తీయలేదు. రాష్ట్రవ్యాప్తంగా వేల జంటలు వివాహాలు జరిగినప్పటికీ గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంలో వారి పాలనలో రెండు పర్యాయాలు జాప్యం వహించింది. అయితే గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు. ఆ యొక్క ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రజా పాలన దరఖాస్తులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసి సర్వేలు నిర్వహించింది. ప్రజలందరూ ప్రభుత్వం తెలిపిన ఆరు గ్యారంటీలలో అర్హులుగా ఉన్నట్లయితే ఆ దరఖాస్తు ఫారంలో అభ్యర్థన చేసుకోవచ్చు అని ఆ దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ క్రమంలో కొత్తగా పెళ్లి అయిన జంటలు వారి వారి అవసరాలు, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు నే ప్రామాణికంగా చేస్తున్నారు కనుక ఎక్కువ శాతం ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా ప్రజాపాలన దరఖాస్తు



చేసుకున్నప్పటికీ చాలామంది పేర్లు సర్వే లిస్టులో రాకపోవడంతో దరఖాస్తు చేసుకున్న వారు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది పేర్లు వచ్చి మా పేర్లు మాత్రం ఎందుకు రాలేదంటూ ...? ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది సంవత్సరాల నిరీక్షణ తర్వాత కూడా మాకు నిరాశ తప్పదా?అంటూ వాపోతున్నారు!

కుల గణన సర్వేలో కూడా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నామంటూ అయినప్పటికీ మా పేర్లు లిస్టు లో రాలేదంటూ గ్రామపంచాయతీ ముందు బారులు తీరి నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంగపేట మండల వ్యాప్తంగా గ్రామాల్లో కొత్త రేషన్ కార్డు సర్వే ప్రక్రియలో గందరగోళంపై **మంగపేట ఎంపీడీవో బద్రుని "వాయిస్ టుడే** "వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని స్థానిక మంత్రి ధనసరి సీతక్క మరియు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ .సూచనలతో మేము పంచాయితీ కార్యదర్శులకు స్పష్టమైన సూచనలు చేశామని పూర్తి పారదర్శకతతో సర్వే జరుగుతుందని అన్నారు.

కొత్త రేషన్ కార్డు మంజూరు కి మూడు ఎకరాల తరి లేదా ఏడు ఎకరాల కుష్కి లోపు ఉన్నవారు అర్హులు. వార్షిక ఆదాయం ఒక లక్ష యాభై వేల రూపాయలు మించి ఉన్నవారు అనర్హులు. ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉన్నవారు అనర్హులనీ తెలిపారు. స్థానికంగా ఉండబడిన గుత్తి కోయలకు స్థానిక ఆధార్ కార్డు కలిగి ఉంటే వారు కొత్త రేషన్ కార్డుకు అర్హులని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. సర్వే లిస్టులో పేరు రాని వాళ్ళు ఆందోళన పడనవసరం లేదని ప్రజా పాలన దరఖాస్తుల్లో అప్లై చేసుకున్న వారికి సర్వే లిస్టులో పేర్లు లేని ఎడల అందుకోసం పంచాయతీ కార్యదర్శుల వద్ద ఒక ప్రత్యేకమైన రిజిస్టార్ ను ఉంచామని అందులో మీ యొక్క పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం జరుగుతూనే ఉంటుందని అన్నారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గమనంలో పెట్టుకొని దరఖాస్తు చేసుకోవాలని మంగపేట ఎంపీడీవో బద్రి తెలిపారు.



## ప్రైమరీ హెల్త్ సెంటర్లో మానసిక వైద్య శిబిరం

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 18: రాజంపేట ప్రైమరీ హెల్త్ సెంటర్లో మానసిక వైద్య శిబిరం నిర్వహించినట్లు మానసిక వైద్యాధికారి డా.రమణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మానసిక వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు కౌన్సిలింగ్ తీసుకొని మందులు వాడాలన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న మానసిక వ్యాధిగ్రస్తులు నిద్రలేమి, అతినిద్ర, ఒత్తిడి, నిరాశ, నిస్పృహ లాంటికి లోనైతే మానసిక వైద్యాధికారిని సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు.



## సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించి వివరాలుబుసమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 18: శనివారం కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని భూములను కలెక్టర్ పరిశీలించారు. క్యాసంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 330, 331, 332, 333 లలో గల 58 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో 30 ఎకరాల భూమిని లే ఔట్ చేసి ఉందని, మిగతా 28 ఎకరాలు పంట సాగులో ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ జనార్ధన్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 18: కామారెడ్డి జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుటకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు %ఖవీ=% జిల్లా వెల్ఫేర్ అధికారి ప్రమీల శనివారం తెలిపారు. ఈ నెల 21న కామారెడ్డి, 22న ఎల్లారెడ్డి, 23న జుక్కల్, 24న బాన్సువాడ నియోజకవర్గాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ క్యాంప్కు హాజరయ్యే వారు సంబంధిత పత్రాలతో ఉదయం 9:30 గం.లకు హాజరు కావాలని సూచించారు.



## వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని డిసెంబర్ 7న విజయవంతం చేయాలి

### డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరును విజయవంతం చేయాలి

### జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంథని సామెల్ మాదిగ

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 18: డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని డిసెంబర్ 7న ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశాలలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని దానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒక భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరైవిజయవంతం చేయాలన్నారు. ఈపాటికి మండలాలలో నియోజకవర్గాలలో సన్నాహ కార్యక్రమాలు నిర్వహించామని ఇంకా పూర్తి కమిటీలను ఏర్పాటు చేసి ఫిబ్రవరి 7న పూర్తిగా కమిటీలు ఏర్పాటుచేసి హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చోరువ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డాడు మనమందరం 30 రోజుల కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్టు వెంకట్ రాములు మహిళా అధ్యక్షురాలు లక్ష్మి సీనియర్ నాయకులు కుంటోళ్ల యాదయ్య, గోరుగల్లు బాలరాజు, కొత్తల్ల యాదగిరి, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు బాలరాజు, గడ్డం సంపత్,సాయిలు,రమేష్ పురుషోత్తం రాజనర్సయ్య బట్టు నరేష్, దాకయ్య గణేష్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన JSR



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)జనవరి 18: హుస్నాబాద్ పట్టణంలో బీజేపీ సీనియర్ నాయకులు,అధ్యాపకులు,సామాజిక సేవకులు చిట్టి గోపాల్ రెడ్డి ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన విషయం తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెఎస్ఆర్ ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు,ఆదర్శప్రాయుడు,ఎందరినో ప్రయోజకులను చేసిన చిట్టి గోపాల్ రెడ్డి మరణించడం తీరని లోటని,వారి కుటుంబ సభ్యులకి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, వారి యొక్క అత్మకి శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్,పందిళ్ల మాజీ సర్పంచ్ తోడేటి రమేష్,రాజేందర్,సత్యం, ఆనంతస్వామి,అరుణ్,నరేష్,ప్రశాంత్,వెంకటేష్,రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కీ భారతరత్న ఇవ్వాలి

### – సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు డిమాండ్

వాయిస్ టుడే ప్రతినిధి : జనవరి 18, (హుస్నాబాద్ నియోజకవర్గం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి యుగపురుషుడు దివంగత మహానేత నందమూరి తారక రామారావు 29వ, వర్ధంతి వేడుకలు ప్రముఖ సామజిక కార్యకర్త, పీవీ సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారు ఎక్కడున్నా గర్వముగా చెప్పుకునే వ్యక్తి,తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలు చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారక రామారావు సేవలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి భారత అత్యుత్తన్నత పురస్కరం భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోడీ కీ రాజు విజ్ఞప్తి చేశారు.



## షటిల్ బాల్ బ్యాట్మింటన్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన డిజిఎం(ఫారెస్ట్) ఏబి హరినారాయణ ను సన్మానించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి కే.శ్రీనివాస రావు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 18: సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని జిఎం పర్సనల్ వెల్ఫేర్ & ఆర్‌సి కె శ్రీనివాస రావు ఛాంబర్ లో శనివారం నాడు 27.12.2024 నుండి 29.12.2024 వరకు కోల్ ఇండియా స్థాయి లో ఎస్ఈసిఎల్ ఆధ్వర్యం లో బిలాస్పూర్ లో జరిగిన షటిల్ బాల్ బ్యాట్మింటన్ వెటరన్ డబుల్స్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన డిజిఎం ( ఫారెస్ట్) ఏబి హరినారాయణ ను జిఎం(వెల్ఫేర్) & ఆర్‌సి కే.శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం శాలువాతో ఘనముగా సన్మానించి అభినంధించారు. ఈ కార్యక్రమంలో జిఎం(వెల్ఫేర్) & ఆర్‌సి కే.శ్రీనివాస రావు తో పాటు డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(ఐటి) హరి శంకర్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) – సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి ఫాస్నెట్, వెల్ఫేర్ పిఏ కే.వర ప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పని లేక, పనికిరాని మాటలు మాట్లాడుతూ ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు

## సూరం శెట్టి కిషోర్

మధిర, జనవరి 18 ( వాయిస్ టుడే): మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఆత్కూరు సర్కిల్ ప్రభుత్వ స్థలంలో ఆక్రమిత బోర్డును తొలగించిన విషయంలో కాంగ్రెస్ పార్టీకి గాని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గానీ ఎటువంటి సంబంధం కానీ ప్రమేయం కానీ లేదు. కేవలం ప్రభుత్వ అధికారుల ఆదేశాలతో మాత్రమే ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న ఆక్రమణ తొలగించారు తప్ప ఇందులో ఎటువంటి రాజకీయ కుట్ర దురుద్దేశం లేదు. కానీ దీనిని బి.ఆర్.ఎస్ బిజెపి లకు ఏ సమస్యలు లేక ఈ సమస్యను తెరపైకి తీసుకువచ్చి ఇది మధిర నియోజకవర్గం ప్రజలకు సంబంధించినట్టుగా చిత్రీకరిస్తూ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు.

తాత మధు మాట్లాడుతూ నందిని విక్రమార్క మధిరలో రాజ్యాంగేతర శక్తిగా మారారంటూ పూర్తి నిరాధారపూర్తమైనటువంటి వ్యాఖ్యలు చేసినారు. ఖబర్దార్ టిఆర్ఎస్ నాయకుల్లారా మల్లు నందిని విక్రమార్క ఎటువంటి ప్రభుత్వ కార్యకలాపాలలో నైనా పాల్గొని షాడో ఎమ్మెల్యేగా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిరూపించడానికి మీరు సిద్ధంగా ఉంటే రండి ప్రజా సమస్యలపై మాట్లాడటం చేతకాక ప్రజా సమస్య దొరకక నందిని విక్రమార్క ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు ఇది మీ దిగజారుడుతనానికి పరాకాష్ట.

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా తన భర్త ఉన్నప్పుడు వారి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం ఉంది. అది తెలియక సోయితప్పి మత్తులో మాట్లాడుతున్నట్లు ఉన్నారు.మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంకు స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించారు. అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా?

నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీపై, మీ ప్రభుత్వ హయాంలో జరిగిన లక్ష రూపాయల రుణమాఫీ మీ



స్వగ్రామైన తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో గాని, వైరా మండలం కోష్టాలలో గాని మేము చర్చికి సిద్ధం చర్చిద్దాం మీరు సిద్ధమేనా..?

నిజంగా ప్రజలు నేర్చుకున్నారు, వారిని మోసం చేసిన వారిని ఇంటి దగ్గర ఎలా కూర్చోబెట్టాలో...

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఖమ్మం జిల్లా మొత్తం వరదలకు గురైన విషయం తెలిసిందే అదే సమయంలో అనేక ప్రాంతాలు వరదలకు మునిగి కనీసం నిలవడానికి లేక ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో వరదలను సైతం లెక్కచేయకుండా తన ప్రాణం కంటే ప్రజలు క్షేమంగా ఉండటమే ముఖ్యమని బట్టి విక్రమార్క గారు అర్ధరాత్రి అపరాతిరి అని చూడకుండా ప్రజల కష్టాలను తెలుసుకొని వారికి సురక్షితమైనటువంటి ఆవాసాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ నుండి ఒక్కొక్క కుటుంబానికి 16,500 రూపాయలు ఇప్పించిన నాయకుడు

మరి మీ టిఆర్ఎస్ నాయకులు కనీసం పరామర్శలు కూడా లేకుండా ఆ సమయంలో అసలు మీరు ఎక్కడున్నారో కూడా తెలియక పేపర్లో తప్పిపోయారని ప్రకటనలు ప్రజలు ఇస్తే బయటకొచ్చిన మీరు ఈరోజు మధిర ప్రజల బాగు కోసం ఒక్క క్షణం కేటాయించని మీరు ఈరోజు మధిర మొత్తం మునిగిపోయింది వారందరినీ రక్షించాలి అన్నచందంగా ఉంది ప్రెస్మీట్.

బీజేపీతో కలిసి కుమ్మక్కు రాజకీయాలకు తెగబడి అసలు మీది బిఆర్ఎస్ పార్టీ నో, బి ఆర్ ఎస్ ఎస్ తెలియని విధంగా దిగజారి రాజకీయాలు చేస్తూ ఉన్నారు. అబ్బూరి రామకృష్ణ గారు చనిపోయి ప్రస్తుతం మూడు సంవత్సరాలు అవుతుంది ఆ సమయంలో అధికారులు ఉన్న పార్టీ మీదే మూడు సంవత్సరాలు సమయంలో సర్కిల్ అబ్బూరి రామకృష్ణ విగ్రహం పెట్టడం చేతగాని మీరా అబ్బూర్ రామకృష్ణ విగ్రహాన్ని సర్కిల్లో నిలిపేది. మీ రాజకీయం కోసం మళ్లీ ఆ కుటుంబాన్ని మభ్యపెడుతున్నారు.

నిజమే మరి స్కీములకి స్కాములకి వారసులు.

ఎంసెట్ పేపర్ లీకేజీ స్కీమ్ స్కాం

ఇంటర్మీడియట్ పేపర్ లీకేజ్ స్కీమ్ స్కాం

గ్రూప్ వన్ గ్రూప్ టూ పేపర్ లీకేజ్ స్కీం స్కాం

జేఎల్ఎం పేపర్ సింగరేణి పేపర్ లీకేజ్ స్కీమ్స్ స్కాం.

ఇవన్నీ మీ పుణ్యమే

అని పత్రిక సమావేశంలో సూరంశెట్టి కిషోర్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో చావా వేణు మాజీ శివాలయం కమిటీ చైర్మన్ పాటీబండ్ల సత్యంబాబు నిడమానూరు వంశీకృష్ణ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, ఆవుల శ్రీనివాసరావు, అల్లాడి గోపాలరావు, ఫతేపరపు సంగయ్య, కోట డేవిడ్, ఓబుల లక్ష్మారెడ్డి, పగిడిపల్లి డేవిడ్, కోట, భూపాల్, బొల్లెపోగు సత్యానందం, మీనుగ చైతన్య, ఆదిమూలం శ్రీనివాస్, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**సి హెచ్ రామ్ చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 18: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు పాల్వంచ పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో స్థానిక జూలూరుపాడు మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో 4వ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా అప్ గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్, హైస్కూల్ నాయకులు సాయి, కిరణ్, చరణ్, హర్ష, నందిని, అఖిల తదితరులు పాల్గొన్నారు.



## బూర్గుల నర్సింగ్ రావ్‌కు ఘనంగా నివాళులర్పించిన గ్రామస్తులు

**స్వతంత్ర సమరయోధుడు బూర్గుల నర్సింగ్‌రావు**

వాయిస్ టుడే /షాద్ నగర్ /జనవరి 18: రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు బూర్గుల నర్సింగ రావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు పలువురు మాట్లాడుతూ బూర్గుల నర్సింగరావు స్వాతంత్ర సమరయోధుడు రైతాంగ సాయుధ పోరాట యోధుడు వామపక్షవాది త్యాగం అన్న పదానికి నిదర్శనం నర్సింగరావు అని కొనియాడారు. కమ్యూనిస్టులతో కలిసి స్వరాజ ఉద్యమంలో పాలుపంచుకున్నారు. ఆయన ఊరి మీద ప్రేమతో బూర్గుల అభివృద్ధి కోసం లేని కృషి చేశారు.ఆయన సొంత ఆస్తులను గ్రామం కోసం ప్రజల కోసం త్యాగం చేసిన మహానుభావుడు అని తెలిపారు..మాజీ ఎంపిటిసి పోచయ్య, మాజీ సర్పంచ్ పరుశరామ్ లు మాట్లాడుతూ అయన ఉమ్మడి బూర్గుల గ్రామపంచాయతీ సర్పంచ్ గా అ గ్రామానికి అనేక సేవలు అందించారు. కుల మతాలకు అతీతంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని కొనియాడారు. రైల్వే స్టేషన్, స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఇవి బూర్గుల గ్రామములో, ఉండడానికి ఎంతో అయన కృషి చేసారు. టీఎన్జీవో తాలూకా ప్రచార కార్యదర్శి పోలె శ్రీహరి మాట్లాడుతూ, బూర్గుల గ్రామానికి ఆయన చేసిన పనులను కొనియాడారు. అదేవిదంగా మన గ్రామములో అయన విగ్రహం ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుందని చెప్పారు. గ్రామ పెద్దలు స్పందించి కచ్చితంగా ఆయన విగ్రహాన్ని వచ్చే వర్ధంతి వరకు ఏర్పాటు చేద్దామని తెలియజేశారు.ఇ కార్యక్రమం లో గ్రామా పెద్దలు,చిన్నయ్యగారి ఎల్లయ్య, మాజీ ఎంపిపి మౌనిక హరికృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ అరుణ శివకుమార్, రాజేశేఖర్ రెడ్డి, కమ్మరి నర్సిములు, సోనియాల నర్సిములు, మాజీ వార్డ్ మెంబర్ సంజీవ్, రాములు, అలిముద్దీన్, పెంటయ్య, మల్లేష్ లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సర్వే పూర్తి చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం అందించిన నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను ఈరోజు సాయంత్రం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లాలోని డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , జెడ్పి సీఈవో, ఆర్డీవోలు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు తో జిల్లా అధికారులు కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను ఈరోజు సాయంత్రం లోగా పూర్తిచేసుకుని గ్రామ సభల నిర్వహణకు సిద్ధమవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులు కింద మహిళలను నమోదు చేయాలని, కుటుంబంలో మహిళల యొక్క బ్యాంక్ అకౌంట్ ను నమోదు చేయాలని సూచించారు. రేషన్ కార్డ్ లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని పరిశీలించి వాటిని కూడా గ్రామసభల్లో పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా జాబితాలో లేనటువంటి అర్హులను గుర్తించి వారి యొక్క దరఖాస్తులను కూడా స్వీకరించి నిర్దేశిత ఫారంలో పొందుపరచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక ను తప్పకుండా పూర్తి చేయాలని, పేదలలో నిరుపేదలకు మాత్రమే లబ్ధి చేకూరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.

## బహుమతుల ప్రధానోత్సవానికి రావాలని ఆహ్వానం

**- స్పోర్ట్స్ క్లబ్ యూత్ ఎల్లారెడ్డిపేట**



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రతి సంవత్సరం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్పోర్ట్స్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డిని శనివారం తన ఆఫీసులో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి రేపు బహుమతుల ప్రధానోత్సవానికి రావాలని యూత్ అధ్యక్షులు ఆసిఫ్, ఉదయ్ కుమార్, సాయిరాం, వంశీ, అజయ్, ఫెరోజ్, దేవరాజు, ఇమ్రాన్, నవీన్, అజిత్, భాస్కర్, అఫ్రోజ్ తదితరులు కోరారు.



## ఒక ప్రశ్నించే గొంతుక మూగ పోయిన చెప్యాల ప్రభాకర్ మరణం పేద బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటు

**చెప్యాల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

భీమదేవరపల్లి, జనవరి 18, ( వాయిస్ టుడే ): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామనికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దళిత బహుజన నాయకుడు చెప్యాల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి వారి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి జిల్లా కార్యదర్శి. కర్రె బిక్షపతి.. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్.. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్.. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపే మల్లేష్.. నాయకురాలు గూడెం లక్ష్మి..ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంక రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిన్ననాటి నుండే అభ్యుదయ భావాలు కలిగిన చెప్యాల ప్రభాకర్ చిన్నతనంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్రగా పోషించి మాతో పాటుగా అనేక పోరాటాలలో తన వంతు సహకారం అందించిన మహానేతగా చనిపోవడం బాధాకరం వారి లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు హనుమకొండ జిల్లాకు తీరని లోటుగా బాధాకరం వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అన్నారు వారి ఆశయ సాధన కోసం ఈ ప్రాంత ప్రజలకు పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు విద్యా వైద్యం ఉపాధి ఇళ్ల స్థలాలు ఇండ్లు దక్కేవరకు ప్రజా ఉద్యమాలు ప్రోత్సహిస్తామని చాడ వెంకట రెడ్డి తెలిపారు

## హమాలి బస్తాకు ఒక రూపాయి పెంపు : హమాలీల అభ్యర్ధన



**ఒక రూపాయి పెంపుకు ఆమోదించిన సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి**

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా : ఎల్లారెడ్డిపేట హమాలీల అభ్యర్థి మేరకు బస్తాకు ఒక రూపాయి పెంపుకు ఆమోదించినట్లు సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి తెలిపారు. గతంలో ఒక బస్తాకు ఐదు రూపాయలు ఉండగా ఒక రూపాయి పెంచడం జరిగిందని, ఇప్పుడు వారి అభ్యంతర మేరకు మరో రూపాయి కలిపి ఏడు రూపాయలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. బస్తాకు ఒక రూపాయి పెంచడంతో హమాలీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు కోనేటి ఎల్లయ్య, కోనేటి మల్లేశం, ఊసి ఆంజనేయులు, క్రికెట్ శేఖర్, కుర్ర భీమయ్య, కోనేటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారికి చిన్నారికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత



కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 18: కామారెడ్డి జిల్లాకి జుక్కల్ మండలానికి చెందిన ఓంకార్ 10 సంవత్సరాల బాలుడు తలసేమియాలతో బాధపడుతూ వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తాన్ని ఐవిఎఫ్ యువజన విభాగం జగద్గిరిగుట్ట అధ్యక్షులు కాపర్తి నాగరాజు సాహరంతో తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో పటోళ్ల జనార్దన్ రెడ్డి ఓ పాజిటివ్ రక్తాన్ని ఈరోజు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన పటోళ్ల జనార్దన్ రెడ్డికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కి తెలియజేయలని అన్నారు.

## ముల్కనూరు బస్టాండ్‌లో పార్కింగ్ ప్రారంభం



భీమదేవరపల్లి, జనవరి 18, ( వాయిస్ టుడే): హన్మకొండజిల్లా,భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్టాండ్ ఆవరణలో శ్రీ వీరభద్ర స్వామి పార్కింగ్ ప్రారంభించబడినది. 2025 జనవరి 18 శనివారం రోజు నుండి ప్రయాణికుల సౌకర్యార్థం వాహనదారులకు పార్కింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు బురుగు లక్ష్మణ్ అన్నారు. బస్టాండ్ పార్కింగ్ స్థలంలో ద్విచక్ర వాహనాలకు,12 గంటలకు10 రూపాయలు,24 గంటలకు 20 రూపాయలు,"ఆటో" మూడు చక్ర వాహనాలకు 24 గంటలకు 50 రూపాయలు, కార్లకు ఒక్క రోజుకు 50 రూపాయలు చొప్పున చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలిపారు, ఈ సౌకర్యాన్ని మండల ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల ప్రజలు తమకు సహాయ సహకారాలు అందించాల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ ఆర్టీసీ సూపర్వైజర్ సారయ్య, జె.సమ్మయ్య తేలు రాజమౌళి, సుతారి కుమారస్వామి, సుజాత-నరసింహస్వామి, కొమురమ్మ, రాజిరెడ్డి పాల్గొన్నారు.




## కార్మికులు కార్మిక సంక్షేమ చట్టాలను ఉపయోగించుకోవాలి

**సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి నాగేశ్వరరావు...**

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి18: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డులో న్యాయ విజ్ఞాన సదస్సు మండల లీగల్ సేల్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి పాల్గొని మాట్లాడుతూ.... రాజ్యాంగలో కార్మికుల కొరకు అనేకరకాల సంక్షేమ చట్టాలు రూపొందించడం జరిగింది. వివిధ రంగాలకు చెందిన హమాలి మరియు భవన నిర్మాణ హమాలి ఆటో వివిధ రంగాలకు చెందిన కార్మికులు సంక్షేమ చట్టాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. కార్మికులు ఇన్సూరెన్సు ఉపయోగించుకొని డ్రైవింగ్ లైసెన్సులు ఉంచుకోవాలని కోరారు. కార్మికులు తాగుడుకు బానిసలు కావద్దని పిల్లలను మంచిగా చదివించి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని కోరారు. కార్మికులకు కోర్టు పరంగా ఏవైనా అవసరాలు ఉంటే నేరుగా సంప్రదించాలని ఉచితంగా న్యాయ సేవలు అందజేస్తామని తెలిపారు డి.ఎస్.పి రాములు,న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి,లు మాట్లాడుతూ............ కార్మికులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని చట్టాలను గౌరవించాలని కోరారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కూన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ డి నాగేశ్వరరావు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్ సీఐ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్,ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణు, న్యాయవాదులు వెంకట నరసయ్య,వెంకటస్వామి,మన్నే గంగాధర్,జెడి సుధాకర్,స్రవంతి, శంకర్ రెడ్డి,శంకర్,రాందాసు,శేఖర్,ప్రశాంత్ వేణు,ఎస్సైలు కిరణ్,రాజు నాయక్,వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 18: కామారెడ్డి నియోజకవర్గనికి చెందిన పలువురు లబ్దిదారులకు CMRF చెక్కులు పంపిణి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ షేర్ అంజద్ కౌన్సిలర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 19 జనవరి 2025



## కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి చేసే పార్టీ పేదప్రజల పార్టీ

### ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా భేగం

వాయిస్ టుడే ప్రతినిధి , రాజన్న సిరిసిల్ల జిల్లా: కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి పార్టీ పేదల పార్టీ ప్రజల పార్టీ అని ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా భేగం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం మాట్లాడుతూ గరీబు లను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆమే అన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి కమీటి సభ్యులు సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈజీఎస్ కింద 20 లక్షల రూపాయలతో సి సి రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తున్నారన్నారు. సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి పనులకు నాలుగు కోట్ల 80 లక్షలు మంజూరు చేశారని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణం పనులు తీసుకున్న కాంట్రాక్టర్లు నాణ్యతగా పనిచేసే ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తిచేయాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి మంచి పేరు పొందాలన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారని ఈ నెల జనవరి 26 వ తేదీ నుండి రేషన్ కార్డుల పంపిణీ అదేవిధంగా రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అందరిని కలుపుకుని గ్రామాలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుధమొల్ల దేవరాజు, ఏఎంసివైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సింగిరెడ్డి బాల్ రెడ్డి, మాజీ తాజా సర్పంచ్ ముక్క శంకర్, సీనియర్ నాయకులు షేక్ గౌస్ బాయి, సాహేబ్ బాయి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, నేవూరి రవీందర్ రెడ్డి, పాతూరి భూపాల్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, కటికే రవి, ఉడుగుల సురేందర్, మాజీ ఉపసర్పంచ్ కళ్యూరి రమణ రెడ్డి, కల్లూరి సురేందర్ రెడ్డి బాపురెడ్డి, నాంపెల్లి శ్రీనివాస్ నమిలికొండ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది: కేకే మహేందర్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన పులి లలిత మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి శనివారం అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి పులి లలిత భర్త రాజు వారం రోజుల క్రితం గుండెపోటుతో చనిపోవడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తూ గ్రామానికి ఎన్నో సేవలు అందించారు. లలిత కుమారులను చదివిపించడంతోపాటు లలితకు ప్రభుత్వపరంగా ఒక ప్రైవేటు ఉద్యోగం కూడా ఇవ్వడం జరుగుతుందని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తెలిపారు. నాయకులు చక్రధర్ రెడ్డి మరియు హరిదాస్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గురక పరశురాములు మరియు మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి వంగ మల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్ బాయ్ చేన్ని బాబు గుండాడి రామ్ రెడ్డి రామచంద్రం లక్ష్మణ్ వెంకటేష్ రవి రాజయ్య మరియు హరిదాస్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కూరగాయల మార్కెట్ యార్డ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో కూరగాయల మార్కెట్ యార్డ్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం స్థల పరిశీలన చేశారు. గిద్ద చెరువు పక్కన గల మటన్ మార్కెట్ నుండి రైతు వేదిక వరకు గల ఎకరం నర ప్రభుత్వ ఖాళీ స్థలంలో మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయి, ఎఎంసి డైరెక్టర్ పొన్నాల తిరుపతి రెడ్డి, పందిర్ల లింగంగౌడ్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు బండారి బాల్ రెడ్డి,దండు శ్రీనివాస్, మూర్తి వెంకటేష్, నమలికొండ సత్తయ్య, మైనార్టీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు నవాబ్, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్ కుమార్ లు స్థల పరిశీలన చేశారు.

# నా బలం బలగం మీరే: ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు నన్ను గెలిపిస్తే వారి సంరక్షణ కోసం సంరక్షణ చట్టం తీసుకువస్తానని కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి శివ గార్డెన్స్ లో మండలంలో గల వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు సంరక్షణ చట్టం తీసుకువస్తానని,నా బలం బలగం మీరే అని అయినా అన్నారు. కరోనా సమయంలో దాదాపు రెండు లక్షల 21 వేల ప్రైవేట్ ఉపాధ్యాయులకు 25 కేజీల బియ్యం, 2వేల రూపాయలు గత ప్రభుత్వంతో తను పోరాడి ఇప్పించడం జరిగిందని అన్నారు. నన్ను పట్టబద్రులు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పది లక్షల హెల్త్ కార్డుతో పాటు, 10 లక్షల ఆరోగ్య బీమా, అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు షుగర్, బిపి, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ ఎటాక్, లాంటి వ్యాధులతో ప్రైవేట్ ఉపాధ్యాయులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నాన్ టీచింగ్ డ్రైవర్స్ , ఆయాలకు, సైతం హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేసే విధంగా పోరాడతానని పేర్కొన్నారు, రాష్ట్రంలో 1995-2000 సంవత్సరాలలో ప్రైవేట్ పాఠశాలల కారణంగా 78% అక్షరాస్యత పెరిగిందని అన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారికి దాదాపుగా పదివేల రూపాయల పింఛన్ వచ్చే విధంగా, పోరాటం చేస్తానని, ప్రైవేట్ టీచర్లను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని, అన్నారు. 2016 వ సంవత్సరం పూర్వం రాష్ట్రంలోని 8 వేల ప్రైవేట్ పాఠశాలలకు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, లకు ప్రభుత్వం నుండి తను పర్మిషన్ ఇప్పించానని అన్నారు. నాకు ఎలాంటి బిజినెస్లు లేవు, సంక్షేమమే నా ధ్యేయమని, పేర్కొన్నారు. 2021 నుండి విద్యార్థులకు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. దీంతో రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీణ్యం చేయాలని కుట్రలు పన్నుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల నుండి సుంకం తీసుకొని దానిలో 10 శాతం కూడా విద్యావ్యవస్థకు కేటాయించడం లేదని, పాలకులు, పాలితులు, మధ్య అగాధం పూడ్చడానికి తాను ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడంతో , మార్చ్ 31న 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్నారని, వారికి ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందని వారి కాల పరిమితిని 64 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర సర్కారు భావిస్తుందని అన్నారు. నాలుగు నియోజకవర్గాల పరిధిలో 20 లక్షల మంది పట్టబద్రులు ఉండగా కేవలం నాలుగు లక్షల మంది మాత్రమే ఓటర్గా నమోదు చేసుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి లతీఫ్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కోహెడ మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలిపర్యటన

వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ నియోజకవర్గం)జనవరి 18:సిద్దిపేట జిల్లా కొహెడ మండలం లోని పలు గ్రామాల్లో రాష్ట్ర బిసి రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభవృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కోహెడ లో సహకారబ్యాంక్ నూతన భవనంను కొండూరు రవీందర్ రావు దేవేందర్ రావు లతోకలిసి ప్రారంభించినారు తంగలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం మరియు ఓపెన్ జిమ్ లను ప్రారంభించినారు సీసీ పల్లి నుండి వెంకటేశ్వర పల్లి వరకు బీటి రోడ్డు కు ఒక కోటి ఇరువై లక్షలు రూపాయలు నిదులతో శంకుస్థాపన చేశారు. అలాగే నారాయణపూర్ గ్రామం లో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. శ్రీరాముల పల్లి గ్రామం లో నూతన అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అభవృద్ధి కార్యక్రమం లో మంత్రి వెంట జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజు,మంద ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండిపల్లి నారాయణ, బస్వారాజ్ శంకర్, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో వృద్ధుడి ఆత్మహత్య



రామకృష్ణాపూర్ జనవరి 18 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని జవహర్ నగర్ కు చెందిన భీమరాజు( 70) అనే వృద్ధుడు శనివారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భీమరాజు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. దీంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ జి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి రాంప్రసాద్ జెట్టి లక్ష్మణ్



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి18: ఈ నెల 7 వ తేదీ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మెటుపల్లి విద్యార్థిని గట్టాడి వర్షిత, తండ్రి గట్టాడి దత్తాత్రి ను అభినందించిన మెట్టుపల్లి కాంగ్రెస్ నాయకులు. అలాగే వర్షిత ఈనెల 21 తేదీన పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం తాను ప్రదర్శించబోయే ప్రాజెక్ట్ అంశం సహజ వ్యవసాయ పద్ధతులలో భాగంగా మల్టీపర్పస్ క్రాఫ్ట్ ప్రొటెక్టర్ ప్రాజెక్టు విజయం సాధించాలని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శారథ్యంలో ఎల్లవేళలా విద్యార్థుల పట్ల వారి భవిష్యత్తు పట్ల వారికి కావలసిన అవసరాలని ఏర్పాటు చేయడం,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి కృషి చేస్తుందని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి %డ% 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మనపల్లి రాంప్రసాద్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్కుల విజయ్ పటేల్, నాయకులు జాజుల రాజగోపాల్,కొమిరెడ్డి శేషు,శ్రీధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కనకతార,ఉపాధ్యాయులు రత్నాకర్,మారుతి,ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో అగ్నిగుండాలు



భీమదేవరపల్లి, జనవరి 18,( వాయిస్ టుడే) : హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం శ్రీభద్రకాళి సమేత వీరభద్రుని కొత్తకొండ వీరభద్రస్వామి జాతరలో ప్రధాన ఘట్టమైన అగ్నిగుండాల కార్యక్రమం శనివారం ఉదయం నాలుగు గంటలకు భక్తి పారవశ్యంతో సాగింది. శివుని జటాజూటం నుండి వీరభద్రుని ఆవిర్భావం, దక్షయజ్ఞానికి ప్రతిరూపం ఈ అగ్నిగుండం. ఇందులో భాగంగా అష్టభైరవారాధన ప్రధానం. వీరభద్ర స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైనది. ఈ కార్యక్రమంలో ఎవరైతే భక్తులు పాల్గొంటారో వారి ఇతి బాధలు పోయి సంస్కార దోషములు తొలగి మనోవాక్కాయ కర్మల నుంచి విముక్తి పొందుతారు. భూతప్రేత పిశాచాది దుష్టశక్తుల నుండి సమస్త గృహ దోషాల నుండి భక్తులు విముక్తి పొందుతారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో చివరి ముఖ్యమైన ఈ ఘట్టం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో కణ కణ మండే అగ్ని కణాల్లోంచి భక్తులు జై వీరభద్రా.. శరభ.. శరభ.. అంటూ నడుచుకుంటూ వెళ్లారు. అగ్నిగుండాల్లోంచి నడుచుకుంటూ వెళ్లేందుకు భక్తులు పోటీపడ్డారు. ఒకరిని చూసి మరొకరు ఇలా వందలాదిమంది అగ్నిగుండాల్లోంచి నడుచుకుంటూ వెళ్లేందుకు ఉత్సాహం చూపారు. భక్తి భావంతో ఉప్పొంగి పోయారు. అగ్నిగుండా లోంచి నడుచుకుంటూ వెళ్లేందుకు వచ్చిన భక్తులను అదుపు చేసేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు. అగ్నిగుండాల కార్యక్రమం గంటకు పైగా కొనసాగింది. ఉదయం నాలుగు గంటల నుంచి వేద పండితుల పర్యవేక్షణలో అగ్నిగుండాల కార్యక్రమం కొనసాగింది. భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్ష యజ్ఞానికి ప్రతిరూపమైన అగ్నిగుండ కార్యక్రమానికి ముందుగా అగ్నినీ ప్రతిష్టించారు. ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్ ఆధ్వర్యంలో ముల్కనూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయిబాబు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేసిన డాక్టర్ గీత పావని

భద్రాచలం, జనవరి 18 (వాయిస్ టు డే ) భద్రాచలం లోనీ సూర్య హాస్పిటల్ అధినేత, నెఫ్రాలజీ అండ్ పీడియాట్రిక్ డాక్టర్ గీత పావని అనాథ పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. శనివారం తన జన్మదినం ను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చేటువంటి యాత్రికులకు అన్నదాన కార్యక్రమం కోసం విరాళం అందజేశారు. భద్రాచలం పట్టణం లో గల కహోల్ అనాధ ఆశ్రమం ను సందర్శించి అక్కడ ఉన్న 25 మంది పిల్లలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసారు. వారికి భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా తాను అండ గా ఉంటానని ఈ సందర్భం గా డాక్టర్ గీతా పావని పేర్కొన్నారు. అనాథ పిల్లలకు ఏ రకమైన వ్యాధులు వచ్చినా తాను తమ హాస్పిటల్ లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని డాక్టర్ పావని హామీ ఇచ్చారు. పిల్లలను ఆశీర్వదించి, వారికి మంచి భవిష్యత్ కలగాలని ఆమె ఆకాంక్షించారు. అనాథ పిల్లల మధ్య తన జన్మదినం జరుపుకోవడం ఎంతో ఆనందం గా ఉందని గీతా పావని తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి, పట్టణ ప్రముఖులు గాదె మాధవ రెడ్డి, డాక్టర్ పావని తండ్రి జయ చంద్రారెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ఐ విజయలక్ష్మి ,గాదె మాధవరెడ్డి డాక్టర్ పావని నీ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాద్రిలో టూరిజం హరిత హోటల్ ఆధునీకరణ

## ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



భద్రాచలం, జనవరి 18 (వాయిస్ టు డే): దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్య క్షేత్రం భద్రాచలం లోనీ తెలంగాణ టూరిజం హరిత హోటల్ ను పలు మార్పులతో ఆధునీకరించారు. అత్యంత సుందరం గా, పలు సౌకర్యాలతో హరిత టూరిజం హోటల్ ను తీర్చిదిద్దారు. టూరిజం హోటల్లో నూతనగా ఆధునీకరించిన పలు విభాగాలను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు స్థానిక రాజకీయ, వ్యాపార ప్రముఖులతో కలిసి ప్రారంభించారు. భద్రాద్రి పుణ్యక్షేత్రం లో భద్రాద్రి ఖ్యాతిని పెంచేలా అన్నిరకాల వసతులు, హంగుల తో ఆధునీకరించారని ఈ సందర్భం గా ఎంఎల్ఏ తెల్లం వెంకటరావు పేర్కొన్నారు. దేశం లోని పలు ప్రాంతాల నుండి భద్రాద్రి కి పర్యాటకులు నిత్యం తరలివస్తుంటారని ఎంఎల్ఏ అన్నారు. ప్రతి ఏటా దేవస్థానం ఆధ్వర్యం లో జరిగే ముక్కోటి ఏకాదశి, శ్రీ రామనవమి ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున భద్రాచలం వస్తారని ఆయన తెలిపారు. పర్యాటకుల అవసరాలు, అభిరుచి కి అనుగుణం గా హరిత హోటల్ ను ఆధునీకరించిన అన్నెం సత్యనారాయణ (సత్యాలు), వడ్డే రఘుబాబు, రవి లను ఎంఎల్ఏ అభినందించారు. దూర ప్రాంతాల నుండి వచ్చి హోటల్ లో బస చేసే పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు సూచించారు. ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటకులు సంతోషం గా తిరిగి వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతం ను పర్యాటకం గా అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక ప్రణాళిక తో కృషి చేస్తున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. హరిత హోటల్ లో క్యాంటీన్ నిర్వహణ కరోనా సమయం నుండి అస్తవ్యస్తం గా ఉండి బస చేసే వారి సంఖ్య బాగా తగ్గిపోయింది. ఈ నేపథ్యం లో క్యాంటీన్, ఓపెన్ కాన్ఫ రెన్స్ హాల్, కల్యాణ మండపం నిర్వహణ కు ఇటీవల ప్రైవేటు వ్యక్తుల నుండి టెండర్లు పిలిచారు. భద్రాచలం కు చెందిన అన్నెం సత్యనారాయణ (సత్యాలు), రఘు, రవి టెండర్లు దక్కించుకున్నారు. ఈ ముగ్గురు భాగస్వామ్యం తో హోటల్ లో క్యాంటీన్, ఓపెన్ కాన్ఫ రెన్స్ హాల్, కల్యాణ మండపం ను ఆధునీకరించారు. చక్కని ఆహ్లాదకర వాతావరణం లో చుట్టూ పచ్చని చెట్ల మధ్య ఈ హరిత హోటల్ ఉంటుంది. పెద్ద స్థాయి లో పార్కింగ్ సౌకర్యం తో ప్రశాంత ప్రాంతం లో ఉన్న ఈ హోటల్ లో 40 కి పైగా గదులు ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులు టూరిజం హరిత హోటల్ ను ఉపయోగించుకోవాలని ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమం లో వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు, వ్యాపార ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమం




వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 18: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29,వ వర్ధంతి కార్యక్రమన్ని శనివారం నాడు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సిలివేరు రవీందర్ ఆధ్వర్యంలో అండర్ రైల్వే గేట్ ప్రాంతం లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి సీలివేరు రాజేందర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల వద్దకే పాలన వంటి అనే కార్యక్రమాలు చేపట్టి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థ రద్దుచేసి మండల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అన్న యన్ టీ ఆర్ అని,రెండు రూపాయలకే కిలో బియ్యం 35 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చిన గొప్ప నాయకుడు మహనీయుడు, నందమూరి తారక రామారావు అని, అలాగే అన్నదాత రైతన్నలకు ఉచితంగా హార్ట్ పవర్ కరెంటు ఇచ్చి ఆదుకున్న నాయకుడు,చేనేత కార్మికులు

నేసిన వస్త్రాలు అమ్మలేకపోతుంటే రేషన్ షాపులలో జనతా వస్త్రాలపై చీర ధోతి ఇచ్చి చేనేత కార్మికులను ఆదుకున్న నాయకుడనీ,ఆడబిడ్డలకు ఆస్తిలో సమానహక్కు ఇచ్చి వారు విద్యలో రాణించాలని మహిళ పద్మావతి యూనివర్సిటీ స్థాపించి,ఇలాంటి ఎన్నో విప్లమాత్మకమైన కార్యక్రమాలను చేపట్టిన నాయకుడు అన్న నందమూరి తారక రామారావు ఈరోజు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ను ఆరోజుల్లోనే అవకాశాలు కల్పించిన నాయకుడు అని నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలఅయిన ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పేదలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం ఒక్కటే నాని అన్న యన్ టీ ఆర్ నడిపిన బాటలో ఈరోజు మేము అందరం కూడా నడవడం చాలా సంతోషకరమైన విషయం అయన అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశం, గంద్రతి శ్రీకాంత్, గంద్రతి రాజు, సిరబోయిన రాజు, పిట్ట సత్యనారాయణ, పోలె పాకసాయి కుమార్, సింగారపు మురళి, గుర్రం నరసయ్య, నేలపోగుల రమేష్, లింగ బత్తిని పురుషోత్తం, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.





## వినియోగదారుల సమస్యల పరిష్కారానికి లీగల్ సెల్ ప్రారంభం

### – ప్రారంభించిన నేషనల్ చైర్మన్ రామానుజ స్వామి

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 18: వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ వారి సభ్యుల సమావేశం శనివారం వరంగల్ జిల్లా కార్యాలయం లో శనివారం నాడు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేషనల్ చైర్మన్ రామానుజ స్వామి హాజరై జిల్లాలో వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి కార్యాలయన్ని ప్రారంభించారు. జిల్లా లో వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి లీగల్ సెల్ ప్రారంభించడం శుభ పరిణామం అని అయన అన్నారు. సమావేశంలో లీగల్ సెల్ సభ్యులు నిర్వర్తించవలసిన పనుల గురించి వారికీ అయన మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం నేషనల్ వైస్ చైర్మన్ అనిత రెడ్డి, స్టేట్ చైర్మన్ దేవా సాంబమూర్తి, డిస్టిక్ చైర్మన్ బోనగిరి రాజన్న, సౌత్ ఇండియా వైస్ చైర్మన్ గుండా సంతోష్, మరియు సభ్యులు జగదీశ్వర్, నాగరాజు, ధనుంజయ్, శైలజ, రమేష్ వీరన్న శంకర్ లింగం విజయ్, జ .యం .చారి, తదితరులు హాజరు అయ్యారు.

## తొడిశెట్టి పోశెట్టిని పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా ప్రతినిధి : నిర్మల్ రూరల్ మండలం రత్నపూర్ గ్రామనికి చెందిన తొడిశెట్టి పోశెట్టి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు పోశెట్టి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు .తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి ,మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి ,పర్స నరేష్ కాంగ్రెస్ నాయకులున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 18: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. పేదలకు అండ కాంగ్రెస్ జెండా సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రభుత్వ పథకాలను వివరించాలి. కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శనివారం పాలకుర్తిలో సిరిసన్న గూడెం, తీగారం, లక్ష్మీనారాయణ పురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. పేదలకు అండగా కాంగ్రెస్ జెండా నిలుస్తుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతిపక్షాల ఆరోపణలను గ్రామస్థాయిలో తిప్పికొట్టేందుకు కార్యకర్తలు కార్యోన్ముకులై సిద్ధంగా ఉండాలి తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి దేశానికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. గృహ అవసరాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ లను అందించడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈనెల 26 నుండి రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకంలో డబ్బులు జమ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికను సిద్ధం చేశారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు.

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజకీయాలకతీతంగా పారదర్శకంగా పనిచేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. రైతులను మోసం చేసిన ధరణిని రద్దుచేసి భూభారతిని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, భూభారతితో రైతుల్లో ఆనందం వెల్లి విరుస్తుందని ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పథకాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండలం, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పాము కాటుకు ఇంటర్ విద్యార్థి మృతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జనవరి 18: (జడ్చర్ల ) నవాబుపేట్ మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కావలి శ్రీజ వయసు 17 విద్యార్థి షాద్నగర్ లోని ఒక కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది ,సంక్రాంతి పండగ సందర్భంగా తన స్వగ్రామం కొల్లూరు గ్రామం వచ్చింది, పండుగ సందర్భంగా మేనమామ దగ్గరికి కాకరజాల గ్రామానికి వెళ్లారు అక్కడ వ్యవసాయ పొలంలో పాము కరవడంతో బాలికను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు చికిత్స పొందుతూ శనివారం చనిపోయినట్లు వైద్యులు తెలిపారు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారుద.

## మున్సిపల్ వార్డు సభలకు పక్కాగా ఏర్పాట్లు

### మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేయనున్న రైతు భరోసా. ఇందిరమ్మ ఇల్లు. కొత్త రేషన్ కార్డులు జారీ. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబంధించి శనివారం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 24 వరకు వార్డ్ సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే అని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పథకాలను అమలు చేయాలని ఉద్దేశంతో చేపట్టిన చర్యలపై వార్డ్ ఆఫీసర్లతో చర్చించడం జరిగింది. 21/1/2025 నాడు ఒకటో వార్డు ఐదో వార్డు 9వ వార్డు 13వ వార్డు సంబంధించిన సభలు ఆ యొక్క వార్డ్ నందు 21వ తారీకు నాడు జరుపబడతాయని 22వ తారీకు సంబంధించి 14 వ వార్డు. రెండో వార్డ్. ఆరో వార్డు. టెన్త్ వార్డ్. 23 వ తారీఖున. థర్డ్ వార్డ్. సెవెంత్ వార్డు. 11 వార్డ్. 15th వార్డ్. 24 వ తారీఖున. ఫోర్త్ వార్డు. ఎయిత్ వార్డు. 12వ వార్డు. 16వ వార్డు. లలో వార్డ్ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వేముల కట్టాస్వామి. ఆర్ ఐ. రాజయ్య. హెల్త్ అసిస్టెంట్. రాజు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### – తొర్రూరులో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తాం

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 18: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శనివారం ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానుడు,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి తెలుగుజాతిని గర్వించే విధంగా కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ సినీ పరిశ్రమకు రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని, పేదల సంక్షేమం కోసం పాటుపడిన మహానీయుడని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరారు,త్వరలో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పేర్ల జంపన్న, ఎన్నమనేని శ్రీనివాసరావు, గుగులోత్ శంకర్, కర్నే నాగరాజు,ధరావత్ జై సింగ్,డి. కుమారస్వామి,భోగ భాస్కర్, శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, కొయ్యాడ సాంబశివ, పులేందర్, ప్రదీప్ రెడ్డి,తూర్పాటి రవి,అలిసేరి రవిబాబు,సముద్రాల సోమన్న,మంగళపల్లి ఆశయ్య, మురళి,భూతం భరత్,పేర్ల ఉప్పలయ్య,పత్తి శ్రీనివాస్, మాలిక్, మందాటి వెంకన్న,గీతగాని వెంకన్న, రాజా,సైదులు,బాలు నాయక్, మహేందర్,చింతరంజన్, నారాయణ పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ కూల్చిన వ్యక్తిపై కేసు నమోదు

### స్థలం కోర్టు వివాదంలో ఉందంటూ కబ్జా ప్రయత్నం చేసిన ఘనుడు



వరంగల్ ( వాయిస్ టుడే) జనవరి 18: వివాదంలో ఉన్న స్థలం అంటూ దేశాయిపేట ప్రాంతంలో లక్షల రూపాయల విలువైన స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా బోర్డు పాతాడు కోట సతీష్ అనే వ్యక్తి. ప్రధాన పార్టీలో ఓబీసీ మొర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నంటూ ఈ కబ్జా తతంగానికి తను తెర లేపాడు. కాశీబుగ్గకు చెందిన వ్యక్తి 20వ డివిజన్ లో ప్రధాన పార్టీ నాయకుడుగా ప్రచారమవుతూ ఈ కబ్జా చేస్తునట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. దేశాయిపేట నుండి ఏనుమాముల మార్కెట్ కు వెళ్ళే ప్రధాన రహదారిలో దాదాపు లక్షల రూపాయల విలువైన భూమిలో ఆ నాయకుడు పాగా వేసినట్టు బాధితుడు తెలిపాడు. సర్వెనంబర్ 271/ఏ లో 85 గజాల స్థలన్ని ఈ నెల 4న తను రిజిస్ట్రేషన్ చేసుకున్నానన్న బాధితుడు, ఆ స్థలంలో 2022వ సంవత్సరంలో నుండి కోర్టు వివాదంలో ఉందంటూ అందరినీ తప్పుతోవ పట్టించి, పోలీసులకు బయనా పత్రాలు చూపెట్టి నమ్మించే ప్రయత్నం చేశాడని, , నిర్మించిన ప్రహారి గోడను సైతం కూల్చి, బోర్డు పాతి వెళ్ళాడని, అందుకు లక్ష రూపాయల అస్థి నష్టంతో పాటు, స్థలం వివాదంలో ఉంటే ఎవరూ కోనుగోలు చేయరని, నష్ట పరిహారం చెల్లించే విధంగా పోలీసులు చర్యలు తీసుకుని, అక్రమంగా గోడను కూల్చిన బీజేపీ నాయకుడు ఆయిన కోట సతీష్ పై కేసు నమోదు చేయాలంటూ ఏనుమముల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశానని బాధితుడు తెలిపాడు. పూర్తీ వివరాలు సేకరించిన ఎనుమాములా పోలీసు స్టేషన్ ఎస్సై రాజు నిందుతునిపై కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు బాధితుడు రాకేష్ రెడ్డి తెలిపాడు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 18: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పౌర సరఫరాల అధికారి రుక్మిణి, వ్యవసాయ అధికారి బాబురావు, హౌసింగ్ పీడీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు.

## నేడు మిర్యాలగూడలో లలితా జ్యువెలరీ ప్రారంభోత్సవం

మిర్యాలగూడ జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతదేశంలోనే అత్యంత ప్రాచుర్యం కలిగిన లలిత జువెలర్స్ షోరూమ్ ను ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రారంభం కానుంది. అతి తక్కువ ధరలోనే బంగారం ఇచ్చే కంపెనీ ఏదైనా ఉన్నది అంటే అది లలిత జువెలరీ కే సాధ్యమని నిర్వాహకులు తెలిపారు. షోరూమ్ కు మిర్యాలగూడ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కస్టమర్ దేవుళ్ళు వచ్చి మా వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి దిశలో నడిపించాలని కోరారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా ప్రతినిధి : రత్నాపూర్ కాండ్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ హఫీజ్ భార్య తాహెర బేగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు రత్నాపూర్ కాండ్లి లోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రు రాంరెడ్డి ,పర్స నరేష్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదంలో సీపీఎం నాయకుడి మృతి

రఘునాథపాలెం: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని సీపీఎం నాయకుడు మృతి చెందిన సంఘటన ఖమ్మం-వైరా ప్రధాన రహదారిలో వి.వెంకటాయపాలెం కొత్త కలెక్టరేటు వద్ద శనివారం జరిగింది. సీఐ ఉస్మాన్ షరీఫ్ కథనం ప్రకారం... పిండిప్రోలు పంచాయతీ పాపాయిగూడేనికి చెందిన సీపీఎం నాయకుడు రేపాకుల వెంకన్న(48) కౌలు రైతు. ద్విచక్ర వాహనంపై కొత్త కలెక్టరు కార్యాలయంలోకి వెళ్తున్న ఆయనను మరో ద్విచక్ర వాహనదారుడు వేగంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకన్నను 108 అంబులెన్సులో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈయన సీపీఎం మండల శాఖ కార్యవర్గ సభ్యునిగా ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## యువకుని అవయవ దానం



కూసుమంచి: జీవన్మృతి (బ్రెయిన్డెడ్) అయిన బుర్ర మహేష్ (26) అనే యువకుడు అవయవ దానంతో ముగ్గురికి ప్రాణదాతగా నిలిచాడు. చేగొమ్మకు చెందిన వీరబాబు, జానకమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మహేష్ డిగ్రీ వరకు చదువుకున్నారు. గతేడాది జూన్లో కూసుమంచిలో ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకొని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.. గురువారం తన బైక్పై సోదరుడితో కలిసి చేగొమ్మకు వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీకొంది. వెనక కూర్చున్న మహేష్ తలకు గాయంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఖమ్మంలో ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా బ్రెయిన్డెడ్కు గురైనట్లు నిర్ధారించారు. అవయవ దానానికి తల్లిదండ్రులు అంగీకరించడంతో వైద్యులు శుక్రవారం హైదరాబాద్లోని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించారు. పలు అవయవాలను సేకరించారు. శనివారం మహేష్ మృతదేహాన్ని చేగొమ్మ అడ్డరోడ్డు నుంచి గ్రామం వరకు గ్రామస్థులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అంతిమ యాత్రలోనూ వందలాదిగా గ్రామస్థులు హాజరయ్యారు.



## ఎన్టీఆర్ వర్ధంతి

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా ప్రతినిధి : భైంసా పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయం లో ఎన్టీఆర్ వర్ధంతి జనసేన, తెలుగుదేశం పార్టీ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం అయన చిత్ర పటానికి పుల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు ఆయన సేవలను కొనియాడారు. ప్రజా నాయకుడు, కథనాయకుడు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మ శ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పేరు, ప్రాఖ్యతలు గావించిన మహనీయుడు ఆశేష ప్రజాభిమానం అయన సొంతం. అపురూపమై నటన కౌశల్యం,అందుకే ఆయన్ను యుగపురుషునిగా కొలిచారు తెలుగు జాతి మిమల్ని ఎప్పటికి మరచిపోదు మీకు ఇవే మా ఘన నివాళులు. అదే స్పూర్తితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలందరికి అనేక సంక్షేమ పతకాలు పెన్షన్స్ ప్రతి నెల క్రమం తప్పకుండ ప్రజలకు అందజేస్తు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా క్షేమం కోసం పాటు పడుతున్నారు. కాని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇప్పటి వరకు పెన్షన్ ల ఉసెత్తే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా నాయకులు మోహన్, విట్టల్ తెలి రాజు, బ్రహ్మయ్య, భూమేష్, షేక్ ఆఫ్జల్, రమాకాంత్, సంజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## దైవదర్శనానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా :జనవరి 18: కోతులను తప్పించబోయి ప్రమాదవశాత్తు కారు బోల్తా పడి భార్యాభర్తలిద్దరూ మృతి చెందారు. ఈ విషాద ఘటన నిర్మల్ జిల్లాలోని మామడ మండలం బూరుగపల్లి గ్రామం వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ నుంచి శ్రీశైలం వెళ్తున్న కారు..రోడ్డుకు అడ్డుగా వచ్చిన కోతిని తప్పించే క్రమంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు భార్యాభర్తలు మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను నిర్మల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులు మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలం దర్శనానికి కుటుంబంతో కలిసి వస్తుండగా. ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది, మృతులు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు.

# పీఆర్ ఇంజినీరింగ్ విభాగంలో చేతివాటం!

ఖమ్మం నగరం : గతేడాది పూర్తిచేసిన ఉపాధి హామీ పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు జిల్లాకు సుమారు రూ.14 కోట్లు రెండు రోజుల క్రితం విడుదలయ్యాయి. జడ్పీ ఆవరణలోని ఖమ్మం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పండగ వాతావరణం నెలకొంది. గతేడాది మార్చి 7 వరకు పూర్తిచేసిన పనులకు సుమారు రూ.11 కోట్లు గత అక్టోబరు నెలలో విడుదల కాగా గత మార్చి 8 నుంచి 19 వరకు పెండింగ్ బిల్లులకు సంబంధించి రూ.14 కోట్లు జిల్లాకు విడుదలయ్యాయి. వీటిని సంబంధిత గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఇందులో ఖమ్మం పీఆర్ డివిజన్కు రూ.9.50 కోట్లు, సత్తుపల్లి పీఆర్ డివిజన్కు రూ.4.50 కోట్లు ఉన్నాయి. అప్పట్లో సిమెంటు రోడ్లు, డ్రైన్లు ఇతర పనులు చేసిన మాజీ సర్పంచులు, గుత్తేదారులకు ప్రస్తుత గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి సంయుక్త సంతకంతో చెక్కు జారీ చేయాల్సి ఉంటుంది. ఇలా చెక్కు జారీ చేయాలంటే ఖమ్మం పీఆర్ డివిజన్ కార్యాలయం నుంచి ఎఫ్టీఓ(ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్) సంబంధిత పని చేసిన వ్యక్తికి ఎంత డబ్బు ఇవ్వాలనేది ధ్రువీకరిస్తూ పత్రం జారీ చేయాల్సి ఉంటుంది. ఈ ఎఫ్టీఓ పత్రం ఆధారంగా పంచాయతీ అధికారులు చెక్కు ఇస్తారు. చేసిన పనులు, వాటి విలువ తదితర ఎంబీలు ఇంజినీరింగ్ డివిజన్ కార్యాలయంలో ఉంటాయి. ఆయా సెక్షన్లలో పని చేసే ఉద్యోగులు కొందరు పత్రాల జారీకి పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులకు సైతం వాటాలు ఇవ్వాలని చెప్పుకొంటున్నారు. ఇంజినీరింగ్ కార్యాలయాల్లోని కొందరు ఉద్యోగులే ఈ వసూళ్ల పర్వంపై బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఎఫ్టీఓల కోసం పలువురు గుత్తేదారులు, మాజీ సర్పంచుల రాకతో రెండు రోజులుగా కార్యాలయం రద్దీగా మారింది.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల

హనుమకొండ, వాయిస్ టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని.. ఇదొక నిరంతర ప్రక్రియ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై సీఎస్ శాంతి కుమారిలతో కలిసి మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి కూడా పథకాలు అందచేసే కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ ఎం.శ్రీను, డిసిఎస్ఓ కొమరయ్య, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం

వరంగల్ (వాయిస్ టుడే) జనవరి 18 : వరంగల్ జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమం వరంగల్ తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం భవనంలో శనివారం నాడు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో తూర్పు జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొని తమ సభ్యత్వము నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ సీనియర్ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు, కమిటీ సభ్యులు వేణుమాధవ్, కంకణాల సంతోష్, సీనియర్ నాయకులు పిన్న శివకుమార్ గడ్డం కేశవమూర్తి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ జిల్లా జర్నలిస్టు నాయకులు జిల్లా విలేకరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం ఆధ్వర్యంలో ఎన్టీఆర్కు ఘన నివాళి

భద్రాచలం, జనవరి 18 (వాయిస్ టు డే) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ. వర్ధంతి సందర్భం గా కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. భద్రాచలం కూనవరం రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో శనివారం నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెల్ల వెంకటరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు అనేక సంక్షేమ పథకాలు అమలు జరిపారని అన్నారు. ఎన్టీఆర్ హయం లో గిరిజన, దళిత, బిసి వర్గాలు, మహిళలకు లబ్ధి చేకూరే పథకాలు ప్రవేశ పెట్టారని ఎంఎల్ఏ గుర్తు చేశారు. ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. మండల వ్యవస్థ తీసుకొచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు. మండల వ్యవస్థ ద్వారా పరిపాలన ను ప్రజలకు చేరువ చేసారని ఆయన గుర్తుచేశారు. భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సభ్యుడు కూడా శ్రీనివాసన్ మాట్లాడుతూ ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే నినాదం తో తెలుగుదేశం పార్టీ నీ స్థాపించారని పేర్కొన్నారు. పలు పథకాల ద్వారా పేద ప్రజలందరికీ మే లు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన కు హక్కు చట్టం చేసారని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే భద్రాచలం అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం , కోనేరు రాము , అడుసుమల్లి జగదీష్ రావు, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేసప్ప, భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య, టి శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తూము శ్రీను, టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు పాల్గొన్నారు.